01ATP22F_01ATP22F.qxd 22-09-2025 PM 11:27 Page 1

అనంతపురం/శ్రీ సత్యసాయి

తెలుగు జాతీయ దినపత్రిక

వార్త

మంగళవారం 23 సెప్టెంబర్ 2025 పేజీలు : 04

ఆర్డీటీ సంస్థ మా జిల్లాకు గొప్ప వరం.. ఆ సంస్థను కాపాడండి

- ఆ సంస్థకు ఎఫ్.సి.ఆర్.ఏ రెన్యూవల్ చేయాలి
- రైతుల సమస్యలు పరిష్కరించాలంటూ విజ్ఞప్తి
- వేరుసెనగ, టమోటా, మొక్కజొన్న రైతులను ఆదుకోవాలి
- అసెంబ్లీలో వాణి వినిపించిన ఎమ్మెల్యే పరిటాల సునీత

రాప్తాడు, సెప్టెంబర్ 22 ప్రభాతవార్త

దేశంలోనే అత్యంత కరవు పీడిత ప్రాంతమైన అనంతపురం జిల్లాకు ఆర్డీటీ సంస్థ ఒక వరం లాంటిదని.. ఆ సంస్థను కాపాడాల్సిన బాధ్యత మన ప్రభుత్వంపై ఉందని రాప్తాడు ఎమ్మెల్యే పరిటాల సునీత అసెంబ్లీలో తన వాణిని వినిపించారు. అసెంబ్లీ సమావేశాల సందర్భంగా ఎమ్మెల్యే సునీత జీరో అవర్‌లో ఆర్డీటీ సమస్య గురించి, లఘు చర్చ సందర్భంలో వ్యవసాయ రంగంలో ఉన్న సమస్యల్ని సభ దృష్టికి తీసుకొచ్చారు. గత 50 సంవత్సరాలకు పైగా అనంత పురం జిల్లాలోనే కాకుండా ఆంధ్రప్రదేశ్, తెలంగాణ రాష్ట్రాల్లో మొత్తం 152 మండలాల్లో, సుమారు 4వేల గ్రామాల్లో, 5లక్షల కుటుంబాలకు ఈ సంస్థ ద్వారా సేవలందుతున్నాయన్నారు. సుమారు 20 లక్షల మందికి పైగా ఈ సంస్థపై ఆధారపడ్డారన్నారు. వైద్యం, విద్య, వ్యవసాయం, గృహ నిర్మాణాలు, క్రీడలపరంగా ఈ సంస్థ చాలా సేవలం దిస్తోందన్నారు. ఆర్డీటీ అంటే ఏ పార్టీకో, కులానికో, మతానికో సంబంధం చిందినదని స్పష్టం చేశారు. ప్రస్తుతం కేంద్ర ప్రభుత్వం ఎఫ్.సి.ఆర్.ఏ రెన్యూవల్ చేయకపోవడం వలన కీలకమైన సేవలు ఆగిపోయే పరిస్థితి వచ్చిందన్నారు. దీనిపై జిల్లా టీడీపీ నాయకులు ముఖ్యమంత్రి చంద్రబాబు సూచన మేరకు రాష్ట్ర ఎంపీల సహకారంతో కేంద్ర హోం మంత్రి అమిత్ షాని కలిసి విజ్ఞప్తి చేశామన్నారు. అయినా కేంద్ర ప్రభుత్వం నుంచి ఇంకా ఎలాంటి స్పందన లేదని.. అందుకే సభ ద్వారా కేంద్రానికి ప్రతిపాదన పంపించాలన్నారు. ఇప్పటికే మంత్రి లోకేష్ మాంచో ఫెర్రర్ తో సమావేశమై ఆర్డీటీ సేవలు ఆగకుండా కొనసాగేలా కేంద్రంతో మాట్లాడతామని హామీ ఇచ్చినందుకు ధన్యవాదాలు తెలిపారు.

అసెంబ్లీలో ఆర్డిటి, రైతు సమస్యలపై మాట్లాడుతున్న రాప్తాడు ఎమ్మెల్యే పరిటాల సునీత

మా జిల్లా రైతులను ఆదుకోండి : పరిటాల సునీత

సోమవారం జరిగిన అసెంబ్లీ సమావేశాల్లో రెండవ సారి లఘు చర్చ సందర్భంలో ఎమ్మెల్యే పరిటాల సునీతకు అవకాశం రాగా.. జిల్లా రైతుల ఇబ్బందులను సభ దృష్టికి తీసుకెళ్లారు. జిల్లాలో కేవలం వర్షాధారంగానే 7లక్షల హెక్టార్ల వరకు పంటలు సాగవుతాయని.. ప్రతి ఏటా అతివృష్టి లేదా అనావృష్టి వలన పంటలు నష్టపోతున్నారన్నారు. మాకు ప్రధాన పంట వేరుసెనగ అని.. ప్రతి ఏటా పంటలు వేయడమే తప్ప లాభం తీసుకున్న సందర్భాలే లేవన్నారు. కనీసం పెట్టుబడులు కూడా రాక ఇబ్బందులు పడే పరిస్థితి ఉంటుందన్నారు. ఈసారి కూడా ఖరీఫ్ సీజన్ లో రైతులకు పెట్టుబడి సాయం కింద 7వేల రూపాయలు కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు ఇచ్చాయన్నారు. ఈ ఏడాది ఖరీఫ్ సీజన్ లో జిల్లాలో వర్షాలు సకాలం లో రాక పంటలు వేయలేకపోయారన్నారు. అరకొరగా విత్తనం సాగైనా.. వర్షాలు లేక అది ఎండిపోయిందన్నారు. ఆగష్టు నెలలో కురిసిన వర్షానికి కొంత వరకు పంట సాగైనా అది కూడా సరిగా లేదన్నారు. గత ఐదేళ్ల వైసీపీ ప్రభుత్వం లో ఇన్సూరెన్స్ వ్యవస్థను నాశనం చేశారన్నారు. ప్రీమియం మేమే చెల్లిస్తామంటూ.. రైతులకు తీవ్ర అన్యాయం చేశారన్నారు. ఇప్పుడు మరోసారి రైతులు నష్టపోకుండా ప్రభుత్వం చర్యలు తీసుకుందని.. కాకపోతే ఈ ఏడాది ఇన్సూరెన్స్ కొంత మంది చేసుకోలేకపోయారన్నారు. అక్కడక్కడ ఈక్రాప్ కూడా చేయించుకోలేదన్నారు. అలాంటి రైతులకు మరో సారి అవకాశం ఇవ్వాలని విజ్ఞప్తి చేశారు. మరోవైపు వేరుసెనగకు ప్రత్యామ్నాయంగా మొక్కజొన్న, కంది, ఆముదం పంటలు వేస్తున్నారన్నారు. ఇందుకు ప్రభుత్వం నుంచి సహకారం కావాలని కోరారు. ప్రస్తుతం మార్కెట్లో మొక్కజొన్న ధరలు పడిపోతున్నాయని.. కొనుగోలు కేంద్రాలు ఏర్పాటు చేసి ఆదుకోవాలన్నారు. అలాగే టమోటా ధరలు తగ్గాయని ఈ విషయంలో కూడా ప్రభుత్వం మార్కెటింగ్ శాఖ ద్వారా టోమోటా ఇతర ప్రాంతాలకు ఎగుమతి చేసేలా సహకారం అందించాలన్నారు. ఉల్లి రైతులకు హెక్టారుకు 50వేలు ఇస్తుంన్నందుకు ఎమ్మెల్యే పరిటాల సునీత ధన్యవాదాలు తెలిపారు.

పోలీసుల తీరు..జేసీ పోరు..!

- తనకు సమాధానం కావాలంటూ జేసీపీఆర్ పోరుబాట - పోలీసుల తీరుకు నిరసనగా జేసీ బైఠాయింపు

అశోక్ పిల్లర్ వద్ద నిరసన వ్యక్తం చేస్తున్న జేసీ ప్రభాకర్‌రెడ్డి

అశోక్ పిల్లర్ కూడలిలో పడకేసిన జేసీ ప్రభాకర్‌రెడ్డి

తాడిపత్రి,సెప్టెంబరు 22, ప్రభాతవార్త

మాజీ ఎమ్మెల్యే కేతిరెడ్డి పెద్దారెడ్డికి కల్పిస్తున్న బందోబస్తు వివరాలు తెలపాలంటూ కోరినా పోలీసుల నుంచి సరిగా స్పందన లేకపోవడాన్ని, తమ అనుచరులపై వరుసగా కేసులు నమోదు చేయడాన్ని నిరసిస్తూ తాడిపత్రి మున్సిపల్ చైర్మన్ జేసీ ప్రభాకర్‌రెడ్డి సోమవారం నిరసనకు దిగారు. కేతిరెడ్డి పెద్దారెడ్డికి గత కొద్ది రోజులుగా పోలీసులు కల్పిస్తున్న బందోబస్తుకు ఎంత మంది సిబ్బందిని కేటాయించారు, వారి కేటగిరీ వివరాలు, సదరు సిబ్బందికి అయ్యే ఖర్చుల వివరాలు, పెద్దారెడ్డి చెల్లించిన బందోబస్తు సిబ్బంది ఖర్చుల వంటి వివరాలు తెలపాలంటూ ఆయన పట్టు పట్టారు. సోమవారం మధ్యాహ్నం నేరుగా ఆయన ఇంటి వద్ద నుంచి సబ్ డివిజనల్ పోలీసు అధికారి కార్యాలయానికి వచ్చారు. తన అనుచరులపై అక్రమ కేసులు బనాయించారని, పోలీసుల తీరును నిరసిస్తూ ఎస్‌డీపీఓ కార్యాలయం ముంగిట బైఠాయించి నిరసన వ్యక్తం చేశారు. పోలీసు అధికారులు వచ్చి నచ్చచెప్పినా ఆయన పట్టువీడలేదు. ఏఎస్పీ రోహిత్ కుమార్ చౌదరి తన కార్యాలయం నుంచి బయటికి వచ్చి లోనికి రండి మాట్లాడదామంటూ జేసీని తన ఛాంబర్‌కు ఆహ్వానించారు. కానీ తనకు సమాధానం కావాలంటూ జేసీ భీష్మించారు. అనంతరం అక్కడి నుంచి అశోక్ పిల్లర్ వద్దకు వచ్చి అక్కడి కూడళిలో కుర్చీ వేసుకొని నిరసనగా బైఠాయించారు. అక్కడే అనుచరులు మంచం కూడా ఏర్పాటు చేయగా దానిపై పవలిస్తూ నిరసన వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా అటు వెళుతున్న అవుకు మండల జడ్పీటీసీ సభ్యురాలు చల్లా లక్ష్మి తన ఇద్దరు కుమారులతో వచ్చి జేసీని పరామర్శించారు. మూడు గంటలకు పైగా తన నిరసనను కొనసాగించిన తర్వాత ఎస్పీ ఫోన్‌లో జేసీతో మాట్లాడారు. కేసుల పరంగా ఏవైనా ఇబ్బందులు ఉంటే మంగళవారం తనతో వచ్చి మాట్లాడాలని ఎస్పీ సూచించడంతో జేసీ నిరసన విరమించారు. ఇటీవల కేతిరెడ్డి పెద్దారెడ్డి తన ఇంటి సమస్య కోర్టులో ఉన్నా కూడా ప్రహరీ కూల్చిన సంఘటనలో కేతిరెడ్డి పెద్దారెడ్డిపై కేసు నమోదు చేయాలని, రీకాల్ చంద్రబాబు కార్యక్రమంలో పాల్గొన్న పెద్దారెడ్డి కోడలు కేతిరెడ్డి అర్చితారెడ్డిపైనా కేసు నమోదు చేయాలని, వైసీపీకి చెందిన నిందితులను ఎస్‌వోజీకి తరలించాలనే తదితర 9 డిమాండ్లను జేసీ పోలీసు అధికారుల వద్ద ఉంచినట్లు వాదనలు వినిపిస్తున్నాయి.

ఆర్డీటి సేవలు యథావిధిగా కొనసాగుతాయ్

- కూటమి హయాంలో ఎలాంటి ఆందోళన చెందొద్దు
- మంత్రి లోకేష్ చొరవకు ప్రత్యేక కృతజ్ఞతలు
- ఎమ్మెల్యే దగ్గుపాటి ప్రసాద్

అనంతపురం సెప్టెంబరు 22 ప్రభాతవార్త

అసెంబ్లీ సమావేశపు హాలు నుంచి ప్రకటన విడుదల చేస్తున్న ఎమ్మెల్యే దగ్గుపాటి

కూటమి ప్రభుత్వ హయాంలో జిల్లాకు ఎలాంటి పరిస్థితుల్లో అన్యాయం జరుగదని ఆర్డీటి సేవలు యథావిధిగా కొనసాగుతాయని ప్రజలు ఎలాంటి ఆందోళన చెందాల్సిన అవసరం లేదని అనంతపురం అర్బన్ ఎమ్మెల్యే దగ్గుపాటి ప్రసాద్ ఒక ప్రకటనలో తెలిపాడు. సోమవారం ఆయన అసెంబ్లీ సమావేశాలకు హాజరైన సందర్భంగా మాట్లాడుతూ మంత్రి నారాలోకేష్ ప్రత్యేక చొరవ చూపించి ఆర్డీటి పట్ల కేంద్రంతో మాట్లాడి ఆర్డీటికి ఎఫ్‌సిఆర్‌ఏ రెన్యూవల్ విషయంలో తనదైన శైలిలో ముమ్మర ప్రయత్నం చేస్తున్నాడన్నాడు. తెలుగు రాష్ట్రాల్లో ఆర్డీటి కొన్ని లక్షల కుటుంబాలకు ఆర్డీటి సేవలు అందిస్తున్న విషయం తెలిసిందేనన్నాడు. ఈ తరుణంలో ఉమ్మడి జిల్లాల కూటమి ప్రజాప్రతినిధులు కేంద్ర హోంమంత్రి అమిత్‌షాను ఆర్డీటి విషయంపై చర్చించిన విషయం తెలిసిందేనన్నాడు. ఆర్డీటి విషయంలో ప్రజల్లో తీవ్ర ఆందోళన వ్యక్తమౌతోందని, ఈ తరుణంలోనే మాంచుఫెర్రర్ మంత్రి లోకేష్‌తో సమావేశమౌడం, మంత్రి సైతం స్పష్టమైన హామీ ఇచ్చిన విషయం ప్రజలకు విధితమేనని ఎలాంటి ఆందోళన చెందాల్సిన అవసరం లేదన్నాడు. మంత్రి ఆర్డీటి విషయంలో తీసుకుంటున్న ప్రత్యేక చొరవ పట్ల ఎమ్మెల్యే దగ్గుపాటి ప్రసాద్ కృతజ్ఞతలు తెలిపాడు.

పేదల పెన్నిది ఆర్డిటి సంస్థను కాపాడండి

- అసెంబ్లీలో వినతి చేసిన శింగనమల ఎమ్మెల్యే బండారు శ్రావణిశ్రీ

శింగనమల, సెప్టెంబర్ 22 ప్రభాతవార్త

తెలుగు రాష్ట్రాల్లో పేదలకు విద్యను, వైద్యాన్ని అందిస్తూ పేదలకు వరమైన ఆర్డిటి సంస్థను కాపాడాలని సోమవారం అసెంబ్లీలో శింగనమల ఎమ్మెల్యే బండారు శ్రావణిశ్రీ వినతి చేశారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ.. ఉమ్మడి అనంతపురం జిల్లాలోనే కాకుండా రెండు తెలుగు రాష్ట్రాల్లోనూ నిశ్వార్థంగా సేవలు అందిస్తూ పేదల బ్రతుకుల్లో ఆర్డిటి సంస్థ వెలుగులు నింపిందన్నారు. ఫాదర్ విన్సెంట్‌ఫెర్రర్ స్పెయిన్ దేశంలో పుట్టి, కేవలం పేదలకు, విద్య, వైద్యం సేవలు అందించడమే ధ్యేయంగా భారత దేశంలో అడుగు పెట్టారన్నారు. నిత్యం కరువు కాటకాలతో నెలకొన్న పరిస్థితుల్లో ఉమ్మడి అనంతపురం జిల్లాలో 1969లో ఆర్డిటి సంస్థను స్థాపించారు. బడుగు బలహీన వర్గాలకు ముఖ్యంగా ఎస్సీ, ఎస్టీ వర్గాలకు అండగా నిలబడి సేవలు అందించారన్నారు. శింగనమల నియోజకవర్గంలో విద్య, వైద్యం అందించాలని, పెద్ద ఎత్తున గృహ నిర్మాణాలు చేపట్టారన్నారు. మహిళా సాధికారత కొరకు కృషి చేశారనార్నారు. నిరుపేదల భూముల లో భూ గర్భ జలాలు పెంపొందేందుకు వాటర్ షెడ్ పథకాలు ఏర్పాటు చేశారని, క్రీడా సాంస్కృతిక కార్యక్రమాలు నిర్వహించారని, కుల మత వర్గాలకు అతీతంగా అభివృద్ధి ధ్యేయంగా ఆర్డిటి సంస్థ పని చేసిందన్నారు. ఎఫ్‌సి ఆర్‌ఎ అనుమతులు లభించకపోవడంతో ఆర్డిటి సంస్థ అందిస్తున్న సేవలు నిలబడిపోయి ఉమ్మడి అనంతపురం జిల్లా ప్రజలకు, ముఖ్యంగా ఎస్సీ, ఎస్టీ వర్గాలకు చాలా నష్టం వాటిల్లుతోందని బాధను వ్యక్తం చేశారు. కేంద్ర ప్రభుత్వం ద్వారా ఎఫ్‌సిఆర్‌ఏ రెన్యూవల్ అనుమతులను ఇప్పించి ఆర్డిటి సంస్థను కాపాడాలని సభ ద్వారా రాష్ట్ర ముఖ్య మంత్రి చంద్రబాబు నాయుడుకి శింగనమల ఎమ్మెల్యే బండారు శ్రావణిశ్రీ వినతి చేశారు.

అసెంబ్లీ సమావేశంలో మాట్లాడుతున్న ఎమ్మెల్యే బండారు శ్రావణిశ్రీ

జిల్లా అభివృద్ధికి కృషి చేయాలి : కలెక్టర్ ఆనంద్

- పిజిఆర్ఎస్‌కు 540 అర్జీలు

ప్రజల వద్ద నుండి అర్జీలు స్వీకరిస్తున్న జిల్లా కలెక్టర్

అనంతపురం కలెక్టరేట్ సెప్టెంబర్ 22 ప్రభాతవార్త

జిల్లాలో అభివృద్ధి పథంలో నిలిపేందుకు ప్రభుత్వ శాఖల్లో పని చేస్తున్న అధికారులు, ఉద్యోగ, సిబ్బంది అంకిత భావం కలిగి సమన్వయంతో పనిచేసి జిల్లా అభివృద్ధికి తోడ్పాటు అందించాలని జిల్లా కలెక్టర్ ఓ.ఆనంద్ తెలిపారు. సోమవారం ఉదయం కలెక్టరేట్ లోని రెవెన్యూ భవనంలో జిల్లా అధికారులతో పలు అంశాలపై సమీక్షా సమావేశం నిర్వహించి పలు సూచనలు ఆదేశాలు జారీ చేశారు. అనంతరం పి జి ఆర్ ఎస్ కార్యక్రమంలో పాల్గొన్నారు. జాయింట్ కలెక్టర్ శివ్ నారాయణన్ శర్మ, డిఆర్ఓ మలోలా, తదితరులు పాల్గొన్నారు.ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ ఓ. ఆనంద్ మాట్లాడుతూఅనంతపురం కు జిల్లా ఎంతో విశిష్టత ఉందని అందరి సహకారంతో జిల్లాను అభివృద్ధి పథంలో తీసుకెళ్లేందుకు కృషి చేస్తామని జిల్లా కలెక్టర్ ఓ. ఆనంద్ స్పష్టం చేశారు.అనంతరం ప్రజా సమస్యల పరిష్కార వేదిక ద్వారా స్వీకరించిన అర్జీలను పారదర్శకంగా సత్వరమే పరిష్కరించే విధంగా చర్యలు తీసుకోవాలని జిల్లా కలెక్టర్ ఆదేశించారు. పి జి ఆర్ ఎస్ కార్యక్రమానికి సంబంధిత శాఖ అధికారులు సమయపాలన పాటించి నిర్ణీత సమయానికి హాజరుకావాలని ప్రతి అంశంలో సమయాన్ని పాటించడం అత్యంత ముఖ్యమని కలెక్టర్ తెలిపారు.3 0 7 8 ఫీడ్ బ్యాక్ సరిగా నమోదు కాని పరిస్థితి సరైనది కాదన్నారు. చిన్న చిన్న విభాగాలకే అయిన సంబంధిత శాఖ అధికారులు అర్జీలను వ్యక్తిగతంగా పరిశీలించి అందులో ఉన్న విషయాలను గ్రహించి నాణ్యమైన పరిష్కార మార్గం ద్వారా సమస్యలను పూర్తి చేయాలన్నారు. రాష్ట్రంలోఅత్యంతవెనుకబడిన జిల్లాలో ఒకటిగా నివేదికలు రావడం ఆందోళన కలిగించిందని జిల్లా కలెక్టర్ పేర్కొన్నారు.పి జి ఆర్ ఎస్ ద్వారా ప్రజల నుండి స్వీకరించే అర్జీలను మండల డివిజన్, స్థాయి అధికారులు కూడా ఎప్పటికప్పుడు పరిష్కరించే విధంగా చర్యలు తీసుకోవాలని జిల్లా కలెక్టర్ ఆదేశించారు. పి జి ఆర్ ఎస్ అర్జీలపై నిర్లక్ష్యాన్ని వీడి నిర్ణీత సమయంలో సమస్యలను పూర్తి చేయాలన్నారు. ప్రధాన కేంద్రంతో పాటు క్షేత్రస్థాయి లో ని అన్ని శాఖ అధికారులు బాధ్యతగా పనిచేసే ప్రజలకు నాణ్యమైన సేవలు అందించాలని జిల్లా కలెక్టర్ చెప్పారు. మండల స్థాయి నుండి జిల్లా స్థాయి వరకు అన్ని స్టాట్యూటరీ మీటింగ్ సోమవారం నాటికి ముగిసేలా ప్రణాళికలు సిద్ధం చేసుకోవాలని కలెక్టర్ సూచించారు. ప్రతివారం ఆర్డీవోలు ,డిపిఓలు, డీఏవోలు గ్రీవెన్స్ రీ డ్రెస్ ల్ పై తప్పనిసరిగా ఆడిట్ నిర్వహించాలని జిల్లా కలెక్టర్ ఆదేశించారు. ముఖ్యంగా రెవెన్యూ ,పోలీస్, సర్వే శాఖలపై ఎక్కువ ఫిర్యాదులు వస్తున్నందున వీటిని పూర్తిస్థాయిలో పరిష్కరించే విధంగా సంబంధిత శాఖ అధికారులు ప్రత్యేక దృష్టిని సారించాలని సూచించారు. ఆర్డీవోలు ప్రతి రెండు రోజులకు ఒకసారి ఇపిటిఎస్ పనులను ప్రత్యేకంగా మానిటరింగ్ చేయాలని జిల్లా కలెక్టర్ ఆదేశించారు. సంబంధిత కాంట్రాక్టర్లకే కాక ఆపరేటర్లు కూడా బాధ్యత తీసుకొని పూర్తి వివరాలతో నివేదికలు సమర్పించాలని జిల్లా కలెక్టర్ ఆదేశించారు. ముఖ్యమైన కోర్టు కేసులు ముందుగా నేతనతోచర్చించిహాజరుకావాలని తెలిపారు. దీనికి సంబంధించి సమగ్ర నివేదికలను సిద్ధం చేసి తన వద్దకు తీసుకురావాలని తెలిపారు. పైళ్లను సరైన రీతిలో ప్రత్యుత్తరాలు చేసి ఈ ఆఫీస్ ద్వారా పంపాలన్నారు. ముఖ్యంగా ప్రభుత్వ పథకాలను అర్హులైన వారందరికీ అందే విధంగా కృషి చేయాలని అన్నారు. అలాగే ఐసిడిఎస్, వైద్య ఆరోగ్యశాఖ, డి ఆర్ డి ఏ, పరిశ్రమల శాఖ మెప్మా, తదితర శాఖలలో అమలు చేస్తున్న సంక్షేమ, అభివృద్ధి కార్యక్రమాలను విస్తృతంగా చేపట్టాలని జిల్లా కలెక్టర్ ఆదేశించారు. ప్రభుత్వ పథకాలపై విజయగాథలను సేకరించాలని దీనిపై కూడా ప్రజల్లోకి వెళ్లి ఫలితాలను ఆయా శాఖల ద్వారా విస్తృతపరచాలని కలెక్టర్ సూచించారు. సోషల్ మీడియాలో కూడా ఈ కార్యక్రమాలకు విస్తృతంగా ప్రచారం ఉండాలన్నారు.ఈ కార్యక్రమంలో ఎఫ్ ఎస్ ఓ రామకృష్ణారెడ్డి, ఎస్ డి సీలు ఆనంద్, మల్లికార్జున, తిప్పే నాయక్, వ్యవసాయ శాఖ అధికారి ఉమామహేశ్వరమ్మ వివిధ శాఖలకు చెందిన అధికారులు అర్జీదారుడు తదితరులు పాల్గొన్నారు.

తాడిపత్రి నియోజకవర్గంలో రోడ్ల మరమ్మతులు, కొత్త రోడ్లకు నిధులు మంజూరు చేయండి

- ఉపముఖ్యమంత్రి పవన్‌కళ్యాణ్‌కు ఎమ్మెల్యే జె.సి వినతి

ఉప ముఖ్యమంత్రి పవన్‌కళ్యాణ్‌కు వినతిత్రం అందచేస్తున్న ఎమ్మెల్యే జె.సి

తాడిపత్రిటౌన్, సెప్టెంబర్ 22 ప్రభాతవార్త

తాడిపత్రి నియోజకవర్గంలో రోడ్ల మరమ్మతులకు, కొత్త రోడ్ల ఏర్పాటుకు నిధులు మంజూరు చేయాలని సోమవారం అసెంబ్లీలోని చాంబర్‌లో ఉప ముఖ్యమంత్రి పవన్‌కళ్యాణ్‌ను తాడిపత్రి ఎమ్మెల్యే జె.సి అశ్మిత్‌రెడ్డి మర్యాద పూర్వకంగా కలిసి వినతిపత్రం అందచేశారు. ఇందుకు ఉపముఖ్యమంత్రి పవన్‌కళ్యాణ్ సానుకూలంగా స్పందించి త్వరలో నిధులు మంజూరు చేస్తామని తెలిపారు. జె.సి నాగిరెడ్డి తాగునీటి పథకంలో వాటర్‌ప్లో మీటర్స్ ఏర్పాటు చేసిన విధానాన్ని అధికారుల ద్వారా తెలుసుకున్న ఉపముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్ ఎమ్మెల్యే జె.సి అశ్మిత్‌రెడ్డితో ఈ విషయంపై ఆరా తీశారు.

కలెక్టర్‌ను మర్యాదపూర్వకంగా కలుసుకున్న ఎంపీ, ఎస్పీ

జిల్లా కలెక్టర్ కలుసుకొని పూల మొక్కలు, పుష్ప గుచ్చాలు అందిస్తున్న జిల్లా ఎస్పీ సతీష్ కుమార్, హిందూపురం ఎంపీ బి కే పార్థసారథి, రాష్ట్ర ఎస్సీ కార్పొరేషన్ డైరెక్టర్ బేకరీ గంగాధర్‌లు

పుట్టపర్తి (కల్చరల్), సెప్టెంబర్ 22, ప్రభాతవార్త

సత్యసాయి జిల్లా నూతన కలెక్టర్ ఎ.శ్యామ్ ప్రసాద్ ను ఆయన చాంబర్ నందు హిందూపురం ఎంపి బి.కె పార్థసారథి, జిల్లా ఎస్పీ ఎస్ సతీష్ కుమార్, రాష్ట్ర ఎస్సీ కార్పొరేషన్ డైరెక్టర్ బేకరీ గంగాధర్‌లు సోమ వారం మర్యాదపూర్వకంగా కలుసుకున్నారు. జిల్లాకు నూతనంగా వచ్చిన కలెక్టర్ శ్యామ్ ప్రసాద్ కు ఎంపీ బి కే పార్థసారథి, ఎస్పీ, ఎస్సీ కార్పొరేషన్ డైరెక్టర్లు శుభాకాంక్షలు తెలిపారు. అనంతరం జిల్లా అభివృద్ధికి సంబంధించి వివిధ అంశాలలో తీసుకోవాల్సిన చర్యలపై వారు కొద్దిసేపు చర్చించుకున్నారు.

కలెక్టర్‌కు పూలమొక్కలు అందజేసి అభినందనలు తెలిపిన కమిషనర్లు

కలెక్టర్‌ను కలిసి అభినందనలు తెలియజేస్తున్న పురపాలక కమిషనర్లు

అనంతపురం సెప్టెంబరు 22 ప్రభాతవార్త

ఇటీవల అనంతపురం జిల్లా కలెక్టర్‌గా ఓ.ఆనంద్ బాధ్యతలు స్వీకరించిన సందర్భాన్ని పురస్కరించుకుని నగరపాలక సంస్థ కమిషనర్ బాలస్వామితో పాటు పలువురు కమిషనర్లు సోమవారం కలెక్టర్‌ను మర్యాద పూర్వకంగా కలిసి పూలమొక్కలు అందజేసి అభినందనలు తెలియజేశారు. కలెక్టర్‌ను కలిసిన వారిలో తాడిపత్రి పురపాలక సంస్థ కమిషనర్ శివరామకృష్ణ, గుత్తి కమిషనర్ జబ్బార్ మియా, రాయదుర్గం కమిషనర్ దివాకర్‌రెడ్డి, కళ్యాణదుర్గం కమిషనర్ వంశీకృష్ణలు వున్నారు.

అనంతలో సాక్షాత్కరించిన జగదాంబ

అనంతపురం నగరంలోని పాతూరు అమ్మవారి శాలలో అమ్మవారి అలంకరణ

← శివకోటి ఆలయంలో అమ్మవారి అలంకరణ

శివబాలయోగి ఆశ్రమంలో అమ్మవారి అలంకరణ →

అనంతపురం కల్చరల్, సెప్టెంబర్ 22 ప్రభాతవార్త

శరవన్నవరాత్రులలో మొదటి రోజు అమ్మవారు భక్తులకు వివిధ రూపాలలో సాక్షాత్కరించారు. నగరంలోని పాత ఊరు శ్రీ కన్యకా పరమేశ్వరి దేవాలయంలో జగజ్జనని కన్యకాపరమేశ్వరి అమ్మవారికి కలర్ కుంకుమతో అలంకారం భక్తులకు కటాక్షించారు.

శివ బాలయోగి ఆశ్రమంలో..

నవరాత్రి సందర్భంగా కలశ స్థాపన, అనంతేశ్వరి అనంతేశ్వర స్వామివారికి పంచామృత సహిత ఏకవార రుద్రాభిషేకం, పుష్పార్చన, కుంకుమార్చన, సాయంత్రం అనంతేశ్వరి దేవి భరతమాత అలంకరణలో భక్తులకు దర్శనం ఇచ్చింది శివకోటిలో అన్నపూర్ణ దేవిగా కటాక్షించారు.

బైర సముద్రం ఎరాడికేరా ముప్పలకుంట గ్రామాలలో బాబు షూరిటీ మోసం గ్యారంటీ

కార్యక్రమంలో మాట్లాడుతున్న తలారి రంగయ్య

బ్రహ్మసముద్రం సెప్టెంబర్ 22 ప్రభాతవార్త

మండలంలోని బైర సముద్రం ఎరాడికేరా ముప్పలగుంట గ్రామాలలో వైసీపీ మండల కన్వీనర్ చంద్రశేఖర్ రెడ్డి అధ్యక్షతన బాబు షూరిటీ మోసం గ్యారంటీ కార్యక్రమం లో భాగంగా కళ్యాణదుర్గం సమన్వయకర్త తలారి రంగయ్య గ్రామాలలో పర్యటించి ముఖ్య నాయకులతో సమావేశమై గ్రామ కమిటీలను ఏర్పాటు చేశారు ప్రజలకు చేస్తున్న మోసం వివరించారు ప్రతి ఒక్క కార్యకర్త ప్రజలకు చేస్తున్న మోసాలను ఎండగట్టాలని కళ్యాణి వైన్స్ పేరుతో కళ్యాణదుర్గం ఎమ్మెల్యే ఎమ్మెల్యే సురేంద్రబాబు గ్రామ గ్రామాన గ్రామానికి మూడు నాలుగు బెల్ట్ షాపులు చొప్పున నిర్వహిస్తూ ప్రజల సొమ్మును దోచుకుంటున్నారని అన్నారు ప్రజల నుండి దోచుకున్న సొమ్ముతో ఎమ్మెల్యే సొంత నిధులతో పనులు చేస్తున్నట్లు ప్రజలను నమ్మిస్తున్నారని మండిపడ్డారు గ్రామ గ్రామాన వైసిపి నాయకులు నేను ఆర్డిటిపై చేసిన ధర్నాలు నిరసనలు మాదిరిగానే కళ్యాణ వైన్స్ పేరుతో ప్రజల సొమ్మును బెల్ట్ షాపుల ద్వారా దోచుకున్న దానిపై నిరసనలు పెద్ద ఎత్తున చేపడతానని ప్రతి ఒక్క కార్యకర్త మద్దతు తెలపాలని అన్నారు స్థాంపుల కుంభకోణంలో ఎవరి పాత్ర ఎంత అనేది తేల్చేంతవరకు ఈ కార్యక్రమంలో కళ్యాణదుర్గం బోయ తిప్పే స్వామి ఎంపీపీ చంద్రశేఖర్ రెడ్డి కోనాపురం గంగాధరప్ప మండల వ్యాప్తంగా ఉన్న ముఖ్య నాయకులు పలువురు కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు

అంగన్వాడీలు ముందస్తు విద్యకు దోహదం

డి.హిరెహాళ్ సెప్టెంబరు 22 ప్రభాతవార్త

సమావేశంలో మాట్లాడుతున్న మాజీ ఎంపీపీ

ఆట, పాటలతో విద్యా బోధన చేస్తూ ముందస్తు చదువులకు దోహదపడే అంగన్వాడి కేంద్రాల్లో మీ చిన్నారులను చేర్చాలని మాజీ ఎంపీపీ ఎన్. పుష్పావతి పిలుపునిచ్చారు. సోమవారం డి. హిరెహాళ్ మండల కేంద్రంలోని ఐదవ అంగన్వాడి కేంద్రంలో ఐసిడిఎ స్సూపరవైజర్ ఉమారాణి ఆధ్వర్యంలో నిర్వహించిన ఎనిమిదవ జాతీయ పోషణ మాసం కార్యక్రమంలో భాగంగా ఆమె ముఖ్య అతిథిగా పాల్గొని ఎర్లీ చైల్డ్ కేర్ ఎడ్యుకేషన్ గురించి తల్లులకు అవగాహన కల్పించారు. మీ చిన్నారులకు ఐదు సంవత్సరాలు నిండే వరకు అంగన్వాడీ కేంద్రంలో పిల్లలను చదివించాలని ఆ కేంద్రంలో ఆట పాటల విద్యతో పాటు పోషణ, ఆరోగ్యం పై శ్రద్ధ వహిస్తారని, అపార ఐడి కూడా అంగన్వాడీ కేంద్రంలో కేటాయిస్తారని తల్లులకు ఆమె సూచించారు. అనంతరం ఐసిడిఎస్ సూపర్వైజర్ మాట్లాడుతూ పోషణ, ఆరోగ్యం, పరిశుభ్రత, టీకాలు తదితర అంశాలపై ఆమె తల్లులకు వివరించారు. మీ పిల్లలకు క్రమశిక్షణ, మంచి ఆరోగ్యము, మంచి ఆహారపు అలవాట్లు నేర్పించాలని, మొబైల్ ను పిల్లలకు ఇవ్వకూడదని ఈ సందర్భంగా ఆమె తెలిపారు. ఈ కార్యక్రమంలో ఆరోగ్య కార్యకర్త రేఖ, మహిళా పోలీస్ చామిబాయి, అంగన్వాడీ కార్యకర్తలు ఎస్ఎస్ రూప, రజిని, ఆరిఫాబేగం, తల్లులు పాల్గొన్నారు.

సమావేశంలో మాట్లాడుతున్న ఐసిడిఎస్ సూపర్వైజర్

నూతన ఎంపీడీవోగా మాధవి బాధ్యతలు స్వీకరణ

కుందుర్పి, సెప్టెంబర్ 22, ప్రభాతవార్త

ఎంపీడీవో మాధవి కి శుభాకాంక్షలు తెలియజేస్తున్న నాయకులు, అధికారులు

కుందుర్పి మండల ప్రజా పరిషత్ నూతన ఎంపీడీవో గా మాధవి సోమవారం బాధ్యతలు స్వీకరించారు. ఇప్పటివరకు ఇక్కడ ఇన్ ఛార్జ్ ఎంపీడీవో గా పనిచేస్తున్న లక్ష్మీ శేఖర్ నుంచి ఆమె బాధ్యతలు తీసుకున్నారు. బ్రహ్మసముద్రం ఈవో ఆర్డీగా పనిచేస్తున్న మాధవి పదోన్నతిపై ఎంపీడీవో గా కుందుర్పికి వచ్చినట్లు అధికారులు తెలిపారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ ప్రభుత్వం ప్రజలకు అందించే సంక్షేమపథకాలు, అభివృద్ధికార్యక్రమాలు సత్వరమే అందేలా కృషిచేస్తానన్నారు. కార్యాలయ సిబ్బంది నూతన ఎంపీడీవోకు స్వాగతం పలికి శుభాకాంక్షలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో ఎంఈఓ తిప్పేస్వామి, సర్పంచ్ రామ్మూర్తి, ఏపీవో మురళీకృష్ణ తదితరులు పాల్గొన్నారు.

వేపులపర్తి చెలిమేపల్లి గ్రామాలలో స్వస్థ్ నారీసశక్త్ పరివార్ అభియాన్

రోగులను పరీక్షిస్తున్న డాక్టర్ రాజేష్ కుమార్

బ్రహ్మ సముద్రం సెప్టెంబర్ 22 ప్రభాతవార్త

మహిళలకు మెరుగైన వైద్యసేవలు, ఆరోగ్య పరిరక్షణే లక్ష్యంగా కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు కొత్తగా ప్రారంభించిన స్వస్థ్ నారీసశక్త్ పరివార్ అభియాన్ (ఆరోగ్యవంతమైన మహిళశక్తిమంతమైన కుటుంబం) కార్యక్రమం మండల వైద్యాధికారి డాక్టర్ రాజేష్ కుమార్ ఆధ్వర్యంలో వేపులపర్తి , చెలిమేపల్లి గ్రామాలలో జరిగింది. వైద్యాధికారి మాట్లాడుతూ మహిళలకు మెరుగైన వైద్యసేవలు అందిస్తూ ప్రధానంగా వారికి ఆరోగ్యంపై అవగాహన పెంచడం, పోషకాహార ఆవశ్యకత గురించి వివరిస్తూ కుటుంబాలను స్వశక్తిగా బలపేతం చేయాలని, తల్లీబిడ్డల ఆరోగ్యం ప్రధాన లక్ష్యంగా మా వైద్య బృందాలు సేవలు అందిస్తున్నాయని వాటిని సద్వినియోగం చేసుకోవాలని తెలిపారు. స్వస్థ్ నారీసశక్త్ పరివార్ అభియాన్ కార్యక్రమం యొక్క మండల నోడల్ ఆఫీసర్ డాక్టర్ అఫ్ తాబ్ కూడా పాల్గొన్న ఈ కార్యక్రమంలో సూపర్వైజర్ రామలక్ష్మి, ఎంఎల్ హెచ్ పీ లు ఉపేంద్ర, మృదుల, చైత్ర, ద్రాక్షాయణి, రోజా, ఏఎన్ఎంలు సన్న లింగమ్మ, వన్నూరమ్మ, సువర్ణమ్మ, మహాలక్ష్మి, ఆశ కార్యకర్తలు అనసూయ, వేపులపర్తి మారెక్క, గౌరమ్మ, గోవిందయ్య దొడ్డి మారెక్క, తిమ్మక్క, మరియు అంగన్వాడి సిబ్బంది పాల్గొన్నారు.

27, 28 తేదీలలో వాలీబాల్ టోర్నమెంట్

హిందూపురం టౌన్ సెప్టెంబర్ 22 ప్రభాతవార్త

ఈనెల 27, 28 తేదీలలో పట్టణంలోని ఎంజీఎం క్రీడా మైదానంలో వాలీబాల్ టోర్నమెంట్ నిర్వహిస్తున్నట్లు మనోజ్ జూలియట్ (మింటు) తెలిపారు. దసరా సెలవులు సందర్భంగా క్రీడాకారులను ప్రోత్సహించాలనే ఉద్దేశంతో ఈ కార్యక్రమం నిర్వహిస్తున్నట్లు తెలిపారు. గవర్నమెంట్ లో గెలుపొందిన జట్టుకు మొదటి బహుమతిగా 15 వేల రూపాయల నగదు, రన్నర్ జట్టుకు 7500 రూపాయలు నగదు బహుమతిగా ఇస్తామని తెలిపారు. ఈనెల 25వ తేదీలోపు చెట్ల వివరాలను నమోదు చేసుకోవాలని తెలిపారు. అదేవిధంగా వాలీబాల్ టోర్నమెంట్లో పాల్గొనడానికి కర్ణాటక చెట్లు కూడా అర్హులేనని చెప్పారు.

మల్లేశ్వర ఆలయానికి శరన్నవ రాత్రి శోభ

మొదటిరోజు బాలా త్రిపుర సుందరి అలంకరణలో దర్శనం ఇచ్చిన పార్వతి అమ్మవారు

కంబదూరు, సెప్టెంబర్ 22, ప్రభాతవార్త

పార్వతీ అమ్మవారికి మొక్కులు చెల్లించుకుంటున్న భక్తులు

బాలా త్రిపుర సుందరి అలంకరణలో పార్వతీ అమ్మవారు

కంబదూరు మండల కేంద్రంలోని పురాతన మల్లేశ్వర స్వామి ఆలయం శరన్నవరాత్రి ఉత్సవ శోభతో కళకళలాడుతోంది. ఉత్సవాల్లో భాగంగా సోమవారం ఆలయంలో పార్వతీదేవి అమ్మవారికి వేకువ జామునే వేదమంత్రోచ్చరణలతో అర్చకులు ప్రత్యేక అభిషేక పూజలు నిర్వహించారు. ఉదయం నుంచి రాత్రి వరకు భక్తులు పెద్ద సంఖ్యలో పాల్గొని మొక్కులు తీర్చుకున్నారు. అమ్మవారి దర్శనం కోసం వచ్చిన భక్తులకు అధికారులు ,కమిటీ సభ్యులు అన్ని ఏర్పాట్లు చేశారు. మొదటిరోజు బాలా త్రిపుర సుందరి అలంకరణలో పార్వతీ అమ్మవారు భక్తులకు దర్శనమిచ్చారు. అక్టోబర్ 2నుండి దసరాపండుగ వరకు ఆలయంలో శరన్నవరాత్రి ఉత్సవ పూజలు నిర్వహిస్తున్నట్లు అర్చకులు దుర్గా తెలిపారు. ఆలయాన్ని పుష్పాలు, విద్యుత్ దీప కాంతులతో అలంకరించారు.

ప్రారంభ శిశు సంరక్షణ విద్యపై అవగాహన

అవగాహన కార్యక్రమంలో పాల్గొన్న అంగన్‌వాడీ వర్కర్లు, ఏఎన్ఎంలు, చిన్నారుల తల్లులు

బెలుగుప్ప, సెప్టెంబర్ 22 ప్రభాతవార్త

పోషణ మాసోత్సవాల సందర్భంగా సోమవారం థీమ్(విషయం) ప్రారంభ శిశు సంరక్షణ మరియు విద్య గురించి అవగాహన కల్పించారు. ఈ కార్యక్రమానికి 03 సంవత్సరాల పిల్లల తల్లిదండ్రులను, కమ్యూనిటీని హాజరయ్యేటట్టు చూడటం, ప్రతి అంగన్వాడీ కేంద్రంలో అంగన్వాడి వర్కర్ ప్రీస్కూల్ కిట్టును ఉపయోగించి పిల్లల తల్లిదండ్రుల సమక్షంలో ఇసిసిఇని యాక్టివిటీస్ చేసి చూపించండం, బొమ్మల ప్రదర్శన రంగుల బొమ్మలతో పిల్లలకు ఆట ద్వారా నేర్పించడం తదితర కార్యక్రమాలపై అవగాహన కల్పించారు. పై విషయాలను చిన్నపిల్లల తల్లిదండ్రులకు చిన్న చిన్న బొమ్మలు, కథలు, పాటలతో చూపిస్తే వారి సులభంగా అర్థం చేసుకుంటారు. కావున తల్లిదండ్రులు తమ పిల్లలను అంగన్వాడీ కేంద్రంలో చేర్పించేందుకు ఆసక్తి కలిగించేలా అవగాహన కల్పించాలని సూచించారు. ఈ కార్యక్రమం పూర్తయిన తర్వాత జనాందోళన డాష్ బోర్డులో ప్రతి సెంటర్ నుండి 5 యాక్టివిటీస్ /డేటా/ ఫోటోలు అప్లోడ్ చేయాలని తెలియజేశారు.

ఆర్థిక స్వావలంబన సాధించాలి

-కమీషనర్ జబ్బార్‌మియా

కమీషనర్ జబ్బార్‌మియా మాట్లాడుతున్న దృశ్యం

గుత్తి, సెప్టెంబర్ 22 ప్రభాతవార్త

మహిళా సాధికారికత కోసం ప్రభుత్వం అమలు చేస్తున్న పథకాలను సద్వినియోగపరచుకొని, మహిళలు ఆర్థిక స్వావలంబన సాధించాలని తద్వారా కుటుంబం అభివృద్ధి చేసుకోవాలని కమీషనర్ జబ్బార్‌మియా పేర్కొన్నారు. స్థానిక మున్సిపల్ కార్యాలయంలో సోమవారం మెప్మా ఆధ్వర్యంలో లోక్ కళ్యాణ్ మేళా కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా ప్రత్యేక వైద్య ఆరోగ్య శిబిరాన్ని నిర్వహించి ఉచితంగా వైద్య పరీక్షలు నిర్వహించి మందులను పంపిణీ చేశారు. అనంతరం కమీషన్ మాట్లాడుతూ చిరు వ్యాపార అభివృద్ధికై బ్యాంకు లోన్ ద్వారా పిఎం స్వా నిధి ద్వారా ఆర్థిక సాయం పొంది వ్యాపార అభివృద్ధి చేసుకోవాలని ఆయన పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో మెప్మా సిబ్బంది, ఆర్‌పిలు, పట్టణ సమాఖ్య ప్రతినిధులు, మున్సిపల్ అధికారులు పాల్గొన్నారు.

శరన్నవరాత్రులు ఉత్సవ సందర్భంగా మొదటి రోజు అనంతపురం నగరంలోని హెచ్ ఎల్ సి కాలనీ లోని శ్రీ కొల్హాపూర్ మహాలక్ష్మి ఆలయంలో సోమవారం శ్రీ బాల త్రిపుర సుందరి దేవి అలంకారం

అనంతపురం నగరంలోని రామచంద్ర నగర్ షిరిడి సాయిబాబా దేవాలయం లో శరన్నవరాత్రి ఉత్సవాల్లో భాగంగా సోమవారం బాలా త్రిపుర సుందరిగా భక్తులకు దర్శనమిస్తున్న అమ్మవారు

చోళసముద్రం శ్రీచౌడేశ్వరిదేవి ఆలయంలో శరన్నవరాత్రి ఉత్సవాలు ప్రారంభం

లేపాక్షి, సెప్టెంబర్ 22 ప్రభాతవార్త

ప్రత్యేక అలంకరణలో శ్రీచౌడేశ్వరిదేవి అమ్మవారు

మండలంలోని చోళసముద్రంలో వెలసిన శ్రీచౌడేశ్వరిదేవి ఆలయంలో శరన్నవరాత్రి ఉత్సవాలు సోమవారం నుండి ఘనంగా ప్రారంభమైనట్లు లేపాక్షి ఆలయ కమిటీ చైర్మన్ కరణం రామానందన్ పేర్కొన్నారు. సోమవారం నుండి 11 రోజుల పాటు జరిగే ఉత్సవాల్లో అమ్మవారిని రోజుకో అలంకరణలో తీర్చిదిద్దడం జరుగుతుందన్నారు. సోమవారం ఉదయం ఆలయ అర్చకులు నంజుండప్ప, చౌడప్పలు చౌడేశ్వరిదేవి విగ్రహానికి అభిషేకాలు, అర్చనలు నిర్వహించారు. అనంతరం కుంకుమార్చన కార్యక్రమాలు నిర్వహించారు. మధ్యాహ్నం 12 గంటలకు మహా మంగళహారతి కార్యక్రమం నిర్వహించారు. ఈసందర్భంగా ఆలయానికివిచ్చేసిన భక్తులకుప్రసాద విని యోగంగావించారు. ఈపూజాకార్యక్రమంలో పెద్దఎత్తునభక్తులు పాల్గొన్నారు.

ప్రారంభమైన శరన్నవరాత్రి ఉత్సవాలు

-శ్రీకంచి కామాక్షిదేవి అలంకారంలో దర్శనమిచ్చిన అమ్మవారు

గుంతకల్లు, సెప్టెంబర్ 22 ప్రభాతవార్త

శ్రీకంచి కామాక్షిదేవి అలంకారంలో దర్శనమిస్తున్న అమ్మవారు

పట్టణంలోని శ్రీవాసవి కన్యకాపరమేశ్వరి దేవాలయంలో శరన్నవరాత్రి ఉత్సవాలు సోమవారం నుండి ఘనంగా ప్రారంభమయ్యాయి. ఇందులో భాగంగా ఉదయం 7.30 గంటలకు గోపూజ, గణపతి పూజ, గంగపూజ, పుణ్యాహవాచనము నిర్వహించారు. మధ్యాహ్నం 12.30 గంటలకు మహా మంగళహారతితో పాటు భక్తులకు అన్నప్రసాదాలు అందజేశారు. భక్తులు పెద్దఎత్తున తరలివచ్చి అమ్మవారిని దర్శించుకున్నారు. శరన్నవరాత్రి ఉత్సవాల్లో భాగంగా మొదటి రోజు అమ్మవారు శ్రీకంచి కామాక్షిదేవి అలంకారంలో భక్తులకు దర్శనమిచ్చారు.

జిల్లాస్థాయి టోర్నమెంట్‌లో ప్రతిభచూపిన మానస

చిలమత్తూరు, సెప్టెంబర్ 22 ప్రభాతవార్త

విద్యార్థిని అభినందిస్తున్న హెచ్ఎం శశికళ

మండల కేంద్రంలోని పొట్టి శ్రీరాములు జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల విద్యార్థిని మానస జిల్లా స్థాయిలో ప్రతిభ కనబరిచింది. ఈ నెల 12న అనంతపురంలో ఎస్‌జిఎఫ్ ఆధ్వర్యంలో జరిగిన జిల్లా స్థాయి ఫినిషింగ్ టోర్నమెంట్‌లో మానస ప్రథమ స్థానంలో నిలిచి పాఠశాలకు గౌరవం తెచ్చింది. ఈ సందర్భంగా ప్రధాన ఉపాధ్యాయురాలు శశికళ, ఫిజికల్ ఎడ్యుకేషన్ ఉపాధ్యాయులు రామ్మూర్తినాయక్, మారుతిప్రసాద్, ఇతర ఉపాధ్యాయులు విద్యార్థినికి అభినందనలు తెలిపారు. తోటి విద్యార్థులు ఆనందం వ్యక్తం చేశారు. జిల్లా స్థాయిలో మెరుగైన ప్రదర్శన కనబరిచిన మానస అక్టోబర్‌లో జరిగే రాష్ట్ర స్థాయి క్రీడల్లో పాల్గొననుందని హెచ్ఎం శశికళ తెలియచేశారు.

ఘనంగా ప్రారంభమైన నవరాత్రి వేడుకలు

- శంకరేశ్వర స్వామిని ఊరేగించి పట్టానికి కూర్చో పెట్టారు

అగళి, సెప్టెంబర్ 22 ప్రభాతవార్త

శంకరేశ్వర స్వామిని ఊరేగిస్తున్న దృశ్యం

శరణ్ణవరాత్రి ఉత్సవాలను పురస్కరించుకుని అగళి మండలంలో వేడుకలను ఘనంగా నిర్వహించారు. ముందుగా శంకరేశ్వర స్వామికి పట్టానికి కూర్చో పెట్టడానికి శంకరేశ్వర స్వామి మూల వవిరాట్‌ను బయట కూర్చోబెట్టి రంగురంగు పూలతో అలంకరించి సుబ్రహ్మణ్యేశ్వర స్వామి ఆధ్వర్యంలో ఘనంగా పూజలు నిర్వహించారు. అనంతరం మంచి ముహూర్తం చూసి ఊరేగించడానికి పల్లకిలో కూర్చో బెట్టి ఊరేగించారు. అగళి పుర వీధుల్లో ఊరేగించగా ప్రతి ఇంటివారు పూజలు చేయించారు. ఊరేగింపు అనంతరం స్వామిని బసవన గుడిలో పట్టానికి కూర్చో బెట్టారు. శంకరేశ్వర స్వామిని జడ్పిటిసి ఉమేష్ సైతం పాల్గొని పల్లకిని మోశారు. ఊరంతా ఊరేగించిన అనంతరం పట్టానికి కూర్చోబెట్టిన అనంతరం ప్రసాదాన్ని భక్తులు స్వీకరించారు. 9 రోజులపాటు స్వామికి ఘనంగా పూజలు నిర్వహిస్తారు. మధూడి వీరభద్ర స్వామి, నర్సాంభూది రంగనాథస్వామి దేవాలయంలో సైతం శరణ్ణవరాత్రి వేడుకలు ప్రారంభమయ్యాయి.

ఘనంగా పరిటాల శ్రీరామ్ జన్మదిన వేడుకలు

ధర్మవరం రూరల్ సెప్టెంబర్ 22 ప్రభాతవార్త

కేక్ కట్ చేస్తున్న తెదేపా పార్టీ శ్రేణులు

ధర్మవరం తెలుగుదేశం పార్టీ నియోజకవర్గ ఇంచార్జ్ పరిటాల శ్రీరామ్ జన్మదిన వేడుకలను తెదేపాశ్రేణులు ఘనంగా నిర్వహించా రు. గాంధీనగర్ లోగల శివాలయంలో తెదేపా నాయకులు, కార్యకర్తలు, పూజలు చేయించారు అనంతరం తెదేపా కార్యాలయంలో పార్టీ శ్రేణుల మధ్య కేక్ కటింగ్ చేసి పేద ప్రజలకు అల్పాహార విందు అందజేశారు. ఎన్టీఆర్ సర్కిల్ లో గల ఎన్టీఆర్ విగ్రహానికి తెదేపా నాయకులు పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు. ప్రభుత్వ ఆసుపత్రిలో గల రోగులకు బ్రెడ్లు,పండ్లు పంపిణీ చేశారు. అన్నాక్యాంటీన్ లలో పేద ప్రజలకు అన్న ప్రసాదం అందజేశారు. ఎర్రగుంట పార్టీ కార్యాలయంలో భారీ కేక్ కట్ చేసి గ్రామ,వార్డులలో పేద ప్రజలకు చీరలు, దుప్పట్లు పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో కమతం కాటమయ్య మహేష్ చౌదరి ,పని కుమార్, సం దా రాఘవ, భీమనేని ప్రసాద్ నాయుడు రాళ్లపల్లి షరీఫ్, అంబటి సన్నత్, చట్టా లక్ష్మీనారాయణ, బొట్టు కృష్ణ, కేశగాల శ్రీనివాసులు, అడ్ర మహేష్, పూజా మొబైల్ సాయి, రాంపురం శీన, టైలర్ గోపాల్, రావులచెరువు కుల్లాయప్ప, మార్కెట్ రహీం, జిలకరసీన, తదితరులు పాల్గొన్నారు.

ఐచర్ వాహనం ఢీకొని ఆవు మృతి

చిలమత్తూరు, సెప్టెంబర్ 22 ప్రభాతవార్త

మండలంలోని శిర-కొడికొండ జాతీయ రహదారిపై తుమ్మలకుంట సమీపంలో ఓ ఐచర్ వాహనం ఢీకొని ఆవు మృతి చెందిన ఘటన సోమవారం చోటు చేసుకుంది. స్థానికులు తెలిపిన వివరాల మేరకు టమోటా లోడుతో వెళుతున్న ఐచర్ వాహనం రోడ్డును దాటుతున్న ఆవును ఢీకొనడంతో అది అక్కడికక్కడే ప్రాణాలు కోల్పోయింది. ఈ ఘటనపై ఆవు యజమాని తీవ్ర ఆవేదన వ్యక్తం చేస్తూ తాను నష్టపోయానని తనకు న్యాయం చేయాలని కోరుతున్నాడు.

వైభవంగా ప్రారంభమైన బూదగవి మారెమ్మ ఆలయ 56వ వార్షికోత్సవ వేడుకలు

ఉరవకొండ నుండి ఆలయానికి జల్లి బిందెల ఊరేగింపు

ప్రత్యేక అలంకరణలో బూదగవి మారెమ్మ అమ్మవారి మూలవిరాట్ , ఉరవకొండ నుండి జల్లి బిందెలను ఊరేగింపుగా తరలిస్తున్న దృశ్యం

ఉరవకొండ, సెప్టెంబర్ 22 ప్రభాతవార్త

మండల పరిధిలోని బుదగవి గ్రామంలో అనంతపురం బళ్లారి 42వ నంబర్ జాతీయ రహదారికి పక్కన వెలసిన ప్రసిద్ధ గౌరసంద్రం మారెమ్మ అమ్మవారి ఆలయ 56వ వార్షికోత్సవ వేడుకలు స్వస్తిశ్రీ విశ్వావసునామ సంవత్సరం ఆశ్వియుజ మాసం పాడ్యమి సోమవారం వైభవంగా ప్రారంభమయ్యాయి. ఉదయం ఉరవకొండ పట్టణం నుండి మేళ తాళాలు, మంగళ వాయిద్యాల నడుమ జల్లి బిందెలను ఊరేగింపుగా ఆలయానికి చేర్చారు. అనంతరం మారెమ్మ అమ్మవారి మూల విరాట్ కు అభిషేకాలు నిర్వహించి, ప్రత్యేకంగా అలంకరించి విశేష పూజలు నిర్వహించారు. గ్రామం నుండే కాకుండా జిల్లాలోని వివిధ ప్రాంతాలు, కర్ణాటక రాష్ట్రం నుండి భక్తులు పెద్ద ఎత్తున తరలివచ్చి అమ్మవారిని దర్శించుకున్నారు. మధ్యాహ్నం ఆలయంలో భక్తులకు అన్నదాన కార్యక్రమం కొనసాగింది. ఈ కార్యక్రమంలో ఆలయ కమిటీ అధ్యక్షులు ఎ.రాము, ఆలయ అర్చకులు దేవరాజ్, కమిటీ సభ్యులు, భక్తులు పెద్ద ఎత్తున పాల్గొన్నారు.

నాటుసారా విక్రయిస్తున్న ఇద్దరు అరెస్ట్

కంబదూరు , సెప్టెంబర్ 22, ప్రభాతవార్త

నాటు సారా విక్రేతల అరెస్టును మీడియాకు చూపుతున్న ఎస్ఐ లోకేష్

కంబదూరు మండలం గూళ్యం, కుర్లపల్లి గ్రామాల్లో అక్రమంగా నాటుసారా విక్రయిస్తున్న ఇద్దరు వ్యక్తులను అరెస్ట్ చేసినట్లు సోమవారం ఎస్ఐ లోకేష్ మీడియాకు తెలిపారు. ఈ మేరకు వారిపై కేసు నమోదు చేసి రిమాండ్ నిమిత్తం కళ్యాణదుర్గం కోర్టుకు తరలించినట్లు ఆయన వెల్లడించారు. జిల్లా ఎస్పీ జగదీష్ ఆదేశాల మేరకు నాటు సారా, కర్ణాటక మద్యం విక్రయించే వారిపై కఠిన చర్యలు తీసుకుంటామని ఎస్ఐ లోకేష్ హెచ్చరించారు.

పిజి ఆర్ఎస్ ఇంత నిర్లక్ష్యమా?

ప్రజాసమస్యలు అధికారులకు పట్టదా!

గుమ్మఘట్ట సెప్టెంబర్ 22 ప్రభాతవార్త

పిజిఆర్ఎస్‌కు హాజరైన ముగ్గురు అధికారులు

ప్రజా సమస్యలు పరిష్కారం కొరకు రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా పిజి ఆర్ఎస్ ప్రతి సోమవారం మండల కేంద్రంలో నిర్వహిస్తుంది అయితే సోమవారం మండల కేంద్రంలో నిర్వహించిన పబ్లిక్ గ్రీవెన్స్ లో అధికారులు రాక కోసం ప్రజలు ఎదురు చూడాల్సిన పరిస్థితి ఏర్పడింది మండలంలోని వివిధ శాఖలు అధికారులు ఉన్న 11 గంటలైనా పబ్లిక్ గ్రీవెన్స్ లో అధికారులు రాక పోవడంతో ప్రజలు కొంతమంది వెనుదిగారు కూటమి ప్రభుత్వం ప్రజలకు సూపర్ సిక్స్ పథకాలు అందించడమే కాకుండా వివిధ రకాలుగా ప్రజలకు అండగా నిలుస్తుంది

అధికారులు కోసం ఎదురు చూస్తున్న ప్రజలు

అయితే ప్రజాసమస్యలే పరిష్కారం కాక పోతే ప్రజల పరిస్థితి ఏమని వివిధ సమస్యలు తో పరిష్కారం కొరకు ఆశలు పెట్టుకుని వచ్చిన వారు నిరాశే మిగిలిందని ప్రజా సమస్యలు అంటే అధికారులకు పట్టాదా అంటూ ప్రజలు తీవ్ర విమర్శలు చేస్తున్నారు ఇప్పటికైనా ఇటువంటి నిర్లక్ష్యంగా ఉన్నటువంటి అధికారులు పై చర్యలు తీసుకోవాలని ప్రజలు కోరుతున్నారు

మహిళా శిశు సంక్షేమ శాఖ ఔట్సోర్సింగ్, కాంటాక్ట్ ఉద్యోగినులు కలెక్టర్ కు వినతి

శ్రీ సత్యసాయి జిల్లా (వైద్యము) సెప్టెంబర్ 22 ప్రభాతవార్త:

మహిళా శిశు సంక్షేమ శాఖలో ఔట్‌సోర్సింగ్, కాంట్రాక్ట్ ఉద్యోగులు సోమవారం కలెక్టర్‌కు వినతి పత్రం అందజేశారు.ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ఇటీవల ఒక దినపత్రికలో ప్రచురితమైన ఆ ఉద్యోగి భరితగింపు అనే వార్త తమను తీవ్రంగా కించపరిచిందని వారు ఆవేదన వ్యక్తం చేశారు. ప్రచురితమైన వార్తలో మహిళా ఉద్యోగుల పట్ల అనుచిత వ్యాఖ్యలు, వలపు వల అన్న అంశాలు చాలా అవమానకరంగా అనిపించాయి. ఒక మహిళా ఉద్యోగిగా మేము మా విధులు నిర్వర్తించడానికి అవి అవరోధాలుగా మారుతున్నాయని పేర్కొన్నారు.అలాగే, వన్‌స్టాప్ సెంటర్, బాలల సంరక్షణ విభాగం, శిశుగృహంలో పనిచేస్తున్న మహిళా సిబ్బంది ఎవ్వరూ ఆ వార్తలో ప్రస్తావించిన వ్యక్తి నుండి ఎటువంటి వేధింపులు, చెడు ప్రవర్తన ఎదుర్కొనలేదని స్పష్టం చేశారు. మేము మా విధులను ఎటువంటి ఆటంకం లేకుండా కొనసాగిస్తున్నాం అని వారు తెలిపారు.పని ప్రదేశాల్లో మహిళలపై లైంగిక వేధింపులు నిరోధించేందుకు పోస్ యాక్ట్ లో భాగంగా లోకల్ కంప్లైంట్స్ కమిటీని ఏర్పాటు చేశామని, సమస్యలు ఎదురైతే ఆ కమిటీ ద్వారా న్యాయం పొందే అవకాశం ఉందని వారు గుర్తు చేశారు. అవగాహన సదస్సులు కూడా నిర్వహిస్తున్నామని, కానీ దినపత్రికలో వెలువడిన సమాచారం వాస్తవానికి విరుద్ధమని ఉద్యోగులు స్పష్టం చేశారు.ఈ కార్యక్రమంలో లీగల్ అడ్వైజర్ బిందు, ఆమెతోపాటుగా ఉమాదేవి, ఎం. వెంకటలక్ష్మి , డి. సుగుణ, సి. రాజు, ఎస్. రమ్యజ్యోతి, బి. వర్ధిని, ఎన్. సుమతి, ఏ. నిరంజన, పి. నాగలక్ష్మి , ఆర్. నలిని, కె. నాగమణి ,ఎస్. సునీత ,జె. ఫాతిమా ,వి. రాధారాణి పాల్గొన్నారు.

శ్రీ కనకదాసు విగ్రహ ప్రతిష్టకు తరలిరండి

రాష్ట్ర ఉపాధ్యక్షులు ఎస్కే మల్లికార్జున

కనేకల్లు సెప్టెంబర్ 22 ప్రభాతవార్త

విగ్రహ ప్రతిష్ట పోస్టర్ల విడుదల చేస్తున్న దృశ్యం

అక్టోబర్ 05 న తిరుపతిలో జరిగే కనకదాసు విగ్రహావిష్కరణకు కురుబ కులస్తులందరూ పెద్ద ఎత్తున హాజరుకావాలని కనేకల్ కురువ సంఘం నాయకులు పిలుపునిచ్చారు. సోమవారం మండల కేంద్రంలోని వీరనాగమ్మ కట్ట వద్ద శ్రీ కనకదాస

రాష్ట్రవ్యాప్తంగా ప్రైవేట్ డిగ్రీ కళాశాలల బందుకు పిడిఎస్‌యూ సంపూర్ణ మద్దతు

- ప్రగతిశీల ప్రజాస్వామ్య విద్యార్థి సంఘం అనంతపురం జిల్లా ప్రధాన కార్యదర్శి బి.వీరేంద్ర ప్రసాద్

అనంతపురం న్యూటౌన్, సెప్టెంబర్ 22 ప్రభాతవార్త

రాష్ట్రవ్యాప్తంగా పెండింగ్‌లో ఉన్న 6400 కోట్ల స్కాలర్షిప్స్, ఫీజు రియంబర్స్మెంట్ బకాయిలను విడుదల చేయాలని ప్రైవేటు విద్యాసంస్థల యాజమా న్యాలు తలపెట్టిన విద్యాసంస్థల బంద్‌కు అనంతపురం జిల్లా ప్రగతిశీల ప్రజాస్వామ్య విద్యార్థి సంఘం(పిడిఎస్‌యూ) సంపూర్ణ మద్దతు ప్రకటించింది. ఈ కార్యక్రమంలో జిల్లా ప్రధాన కార్యదర్శి జి.వీరేంద్ర ప్రసాద్ మాట్లాడుతూ.. అనంతపురం టౌన్‌లో గల ప్రైవేటు డిగ్రీ కళాశాలను బంద్ చేయించడం జరిగిందన్నారు. ఈ బందులో అన్ని ప్రైవేట్ విద్యా సంస్థలు, యాజమాన్యాలు, అసోసియేషన్‌లు తప్పకుండా పాల్గొనాలని పిలుపునిచ్చా రు. ఎన్నికల ముందు యువగళం పాదయాత్రలో రాష్ట్ర విద్యా శాఖ మంత్రి నారా లోకేష్ మాట్లాడుతూ తామ అధికారంలోకి వస్తే పెండింగ్‌లో ఉన్న అన్ని రకాల ఫీజు బకాయిలను మాఫీ చేస్తామని, ఏ ఒక్క విద్యార్థికి అన్యా యం జరగనివ్వమని అని హామీ ఇచ్చారు, కానీ నేడు మాట తప్పి దాదాపు 6400 కోట్ల ఫీజు బకాయిలు పెండింగ్‌లో ఉంటే, విద్యాసంస్థల యాజ మాన్యాలు, విద్యార్థులు పడుతున్న ఇబ్బందులు ప్రభుత్వానికి కనబడలేదా అని ప్రశ్నించారు. మరొకవైపు ప్రభుత్వం సూపర్ సిక్స్ సూపర్ హిట్ సభల పేరిట కోట్లాది రూపాయల ప్రజాధనా న్ని దుర్వినియోగం చేస్తూ, విద్యార్థులకు ఇవ్వవలసిన ఫీజు లను చెల్లించడంలో సవతి తల్లి ప్రేమ చూపుతు ందన్నారు. కనుక ఇప్పటికైనా ప్రభుత్వం స్పందించి వెంటనే విద్యార్థులకు సంబంధించిన ఫీజు బకాయిలు చెల్లించాలని, లేదంటే రాబోయే రోజుల్లో విద్యార్థులతో కలుపుకొని, అన్ని విద్యార్థి సంఘాల ఆధ్వర్యంలో ముఖ్య మంత్రి కార్యాల యాన్ని ముట్టడిస్తామని తెలియజేస్తూ ఈ కార్యక్రమంలో పిడిఎస్‌యు నాయకులు కమిటీ సభ్యులు తేజ, దివాకర్, కిరణ్, ప్రభాకర్, దివాకర్ పాల్గొన్నారు.

నిరసన వ్యక్తం చేస్తున్న పిడిఎస్‌యూ నేతలు

జీఎస్టీ మినహాయింపు పై ఎల్ఐసి ఏజెంట్ల, ఆఫీస్ సిబ్బంది హర్షం

- అనంతపురంలో సంబరాలు

అనంతపురం, సెప్టెంబర్ 22 ప్రభాతవార్త బ్యూరో

వ్యక్తిగత జీవిత పాలసీలు, ఆరోగ్య బీమా పాలసీలపైన కేంద్ర ప్రభుత్వం ప్రవేశపెట్టిన జీఎస్టీని ఉపసంహరించిన సందర్భంగా సోమవారం ఉదయం అనంతపురం నగరంలోని భారతీయ జీవిత బీమా శాఖ-1లో భారతీయ జీవిత బీమా ఏజెంట్ల సమాఖ్య (లియాఫీ) ఆధ్వర్యంలో ఆఫీసు సిబ్బంది, ఏజెంట్లు, పాలసీదారులు కేక్ కట్ చేసి సంబరాలు చేసుకున్నారు. ఈ సంద ర్భంగా సీనియర్ బ్రాంచ్ మేనేజర్ మధుబాబు మాట్లాడుతూ.. భారత ప్రభు త్వం తీసుకున్నటువంటి నిర్ణయం వలన పేద మధ్యతరగతి పాలసీ దారులకు జీఎస్టీని తొలగించడం వలన చాలా లాభం చేకూరుతుందన్నారు. కడప డివి జన్ లియాఫి గౌరవాధ్యక్షులు ఎస్.తిరుపతయ్య మాట్లాడుతూ.. పాలసీ దారులపైన జిఎస్టిని తొలగించాలని బోనస్‌ను పెంచాలని అనేక ఉద్యమాలు లియాఫీ ఆధ్వర్యంలో చేపట్టడం జరిగిందని, దేశవ్యాప్తంగా ఉన్నటు వంటి పార్లమెంట్ సభ్యులకు రాజ్యసభ సభ్యులకు మెమొరండాలు కూడా ఇవ్వడం జరిగిందన్నారు. 2025వ సంవత్సరం మార్చి నెలలో లియా ఫీ ఆధ్వర్యంలో లక్షలాదిమంది ఏజెంట్లతో ఢిల్లీలోని "జంతర్ మంతర్" దగ్గర పెద్ద ఎత్తున ధర్నా కార్యక్రమాన్ని కూడా చేపట్టడం జరిగిందని ఈ సందర్భంగా తెలియ జేశారు. కడప డివిజన్ లియాఫీ కార్యద ర్శి కే.వెంకటేశులు మాట్లాడుతూ.. కేం ద్ర ప్రభుత్వం ఎల్ఐసి పాలసీ దారుల పైన జిఎస్టి ఉపసం హరించు కోవడం చాలా హర్షించదగ్గ విషయ మని ఈ సందర్భంగా ప్రతి ఒక్క పౌరుడు కూడా ఎల్ఐసి పాలసీని తీసుకొని తమ కుటుంబాలకు ఆర్థిక సహాయము మరి యు భద్రత కల్పించాలని కోరారు. ఈ కార్యక్రమంలో అడ్మినిస్ట్రేటివ్ ఆఫీసర్ రామామణి, ఏ.ఓ.రమణ నాయక్, అభివృద్ధి అధికారి అజయ్ కుమార్, ఎల్ఐసి ఉద్యోగుల సంఘం నాయకుడు సూరిబాబు, లియాఫీ నాయకులు వేణుగోపాల్, శ్రీనివాసులు తదితరులు పాల్గొన్నారు.

నిరసన వ్యక్తం చేస్తున్న పిడిఎస్‌యూ నేతలు

నిగమా ఫౌండేషన్ ఆధ్వర్యంలో నషాముక్త్ యువ ఫర్ వికసిత భారత్ పై అవగాహన

అనంతపురం న్యూటౌన్, సెప్టెంబర్ 22 ప్రభాతవార్త

నిగమా ఫౌండేషన్, మైభారత్, ప్రగతి పథం యూత్ అసోసియేషన్ ఆధ్వ ర్యంలో సేవా పక్వాడా వారోత్సవాలలో భాగంగా స్థానిక మై భారత్ ఆఫీస్‌లో నషాముక్త్ యువ ఫర్ వికసిత భారత్ పై అవగాహన కార్యక్రమం నిర్వహి ంచారు. ముఖ్య అతిథులుగా నిగమా ఫౌండేషన్ సహా వ్యవస్థాపకురాలు వసుంధర, మై భారత్ స్టేట్ కో ఆర్డినేటర్ బిసాతి భరత్, ప్రోగ్రాం ఇంచార్జి జీ.శ్రీనివాసులు, రాష్ట్రపతి అవార్డు గ్రహీత బిసాటి జీవన్ కుమార్, జయ మారుతి, ఎన్‌సిసి ఆఫీసర్ డా.ఏం.మురళి, ఎన్ఎస్ఎస్ ప్రోగ్రాం ఆఫీసర్ డా.బాబా ఫక్రుద్దీన్, జిల్లా టిబి నియంత్రణ నుంచి నాగమణి పాల్గొన్నారు. ఈ సందర్భంగా అతిథులు మాట్లాడుతూ.. నషాముక్త్ యువ కార్యక్ర మాన్ని ప్రధాన మంత్రి నరేంద్ర మోదీ ఈ రోజు దేశ వ్యాప్తంగా ప్రారంభించడం జరు గుతుంది అని పేర్కొన్నారు. అలాగే యువత మత్తు పదార్థాలకు బానిస కాకు ండా ఉండటానికి యువత మన దేశపు భవిష్యత్తు కాబట్టి యువతను చెడు వ్యసనాలకు బానిస కాకుండా ఉండటానికి యువజన వ్యవహా రాలు క్రీడల మంత్రిత్వ శాఖ, ఆధ్వర్యంలో దేశ వ్యాప్తంగా వి స్తృతంగా నషా ముక్త్ అభియా న్‌పై అవగాహన కార్యక్రమా ల ను నిర్వహించడం జరుగుతుం ది. అలాగే నషా ముక్త్ యువ ఫర్ వికసిత్ భారత్ పై ప్రతిజ్ఞ తీసుకున్నారు. ఈ సందర్భంగా ఎన్‌సిసి తరుపున మన జిల్లా నుంచి ప్రాతి నిధ్యం వహించి జాతీయ స్థాయిలో సిల్వర్ మెడల్స్ సాధించిన ఎన్‌సిసి క్యాడే ట్స్‌ను అతిథుల చేతుల మీదుగా సత్కరించారు. ఈ కార్యక్రమంలో ప్రగతి పథం యూత్ అసోసియేషన్ సభ్యులు కార్తీక్, ప్రవీణ్, షర్మిల, మల్లీశ్వరి, గోపి పాల్గొన్నారు.

అతిథులను సన్మానిస్తున్న దృశ్యం

దివ్యాంగుల సమస్యలను పరిష్కరించాలి

- కలెక్టర్‌కు విన్నవించిన ఏపీ దివ్యాంగుల హక్కుల పోరాట సమితి అసోసియేషన్ నేతలు

అనంతపురం న్యూటౌన్, సెప్టెంబర్ 22 ప్రభాతవార్త

అనంతపురం జిల్లా నూతన కలెక్టర్‌ని వివిధ రకాల దివ్యాంగుల సమ స్యలపై సోమవారం పీజీ ఆర్ఎస్ (ప్రజా సమస్యల పరిష్కార వేదిక) కార్యక్ర మంలో కోఆర్డినేటర్ హరినాథ్ రెడ్డి కలిసి వినతిపత్రం అందజేశారు. ఈ సందర్భంగా వారు తెలియజేస్తూ.. రానున్న పంచాయతీ ఎన్నికల్లో దివ్యాం గుల హక్కుల చట్టం ప్రకారం నిలబడ డానికి రిజర్వేషన్ కల్పించాలి, ఉమ్మడి జిల్లాల కోరారు. బ్యాక్లాగ్ పోస్టులను వెంటనే మంజూరు చేసి చదువుకున్న వారికి తోడ్పాటు అందించాలి, ఆర్టీసీ బస్సులలో ఉచిత ప్రయాణం కల్పిం చాలి, సబ్సిడీతో కూడిన రుణాలను అందించి ఆర్థిక స్వావలంబా నికి తోడ్పాటు అందించాలని కలెక్టర్ ను కోరారు. ఈ కార్యక్రమంలో జిల్లా మహిళా అధ్యక్షురాలు లక్ష్మి దేవి, జిల్లా కార్యదర్శి సర్పు ని షా, నగర అధ్యక్షుడు మనోహ ర్, వికలాంగుల సహాయకుడు సుధాకర్, మైనార్టీ నా యకుడు రసూల్, పామిడి మం డల అధ్య క్షుడు సర్వేశ్, ఇతర దివ్యాంగులు పాల్గొన్నారు.

కలెక్టర్‌కు సమస్యలను విన్నవిస్తున్న ఏపీ దివ్యాంగుల పోరాట సమితి అసోసియేషన్ నేతలు

రేపు విజయవాడకు మెగా డీఎస్సీ అభ్యర్థులు

- ఉదయం పీవీకేకే కళాశాలకు చేరుకోవాలి

- ఎల్లుండి నియామక పత్రాలు అందజేత

అనంతపురం న్యూటౌన్, సెప్టెంబర్ 22 ప్రభాతవార్త

మెగా డీఎస్సీ అభ్యర్థులకు ఈనెల 25వ తేదీ విజయవాడలో ముఖ్యమంత్రి, విద్యాశాఖ మంత్రి చేతుల మీదుగా నియామక పత్రాలను అందజేస్తున్నామని జిల్లా విద్యాశాఖ అధికారి ఎం.ప్రసాద్ బాబు సోమవారం ఒక ప్రకటనలో తెలిపారు. మెగా డీఎస్సీకు ఉమ్మడి జిల్లా వ్యాప్తంగా 755 అభ్యర్థులు ఎంపిక అయ్యారని, వీరందరికీ ఈనెల 19వ తేదీ నియామక ఉత్తర్వులు ఇవ్వాల్సి ఉంటే 18వ తేదీ అభ్యర్థులు విజయవాడకు బయలుదేరడానికి సిద్ధంగా ఉన్న సమయంలో వేదిక వద్ద వర్షాలు కురుస్తుండడం వలన ఆ కార్యక్రమాన్ని ప్రభుత్వం వాయిదా వేసిందన్నారు. తిరిగి అదే కార్యక్రమాన్ని ప్రభుత్వం ఈనెల 25వ తేదీ విజయవాడలో నిర్వహిస్తుందని, అందువలన ఎంపికైనను అభ్యర్థులు బుధవారం ఉదయం 7 గంటలకు నగర శివారు ఆలమూరు రోడ్డులో ఉన్న పీవీకేకే కళాశాలకు కావాలని, అక్కడ అభ్యర్థులతోపాటు వారి వెంట వచ్చిన వారికి అల్పాహారం, త్రాగినీరు ఏర్పాటు చేశామని, ఆ తర్వాత కేటాయించిన బస్సుల్లో కూర్చోవాలని అభ్యర్థులకు సూచించారు. దీనికి సంబంధించిన అన్ని ఏర్పాట్లు చేస్తున్నామని, అభ్యర్థులకు కూడా సమాచారం ఇచ్చామని తెలిపారు.

యస్వీ డిగ్రీ మరియు పీజీ కళాశాల విద్యార్థికి విప్రో కంపెనీలో గౌరవప్రదమైన ఎంపిక

అనంతపురం న్యూటౌన్, సెప్టెంబర్ 22 ప్రభాతవార్త

స్థానిక యస్వీ డిగ్రీ, పీజీ కళా శాల విద్యార్థి యస్.షమ అంజు మ్ విప్రో (విప్రో ఇంటిగ్రే టెడ్ లెర్నింగ్ ప్రోగ్రామ్) ద్వారా ప్రము ఖ ఐటీ సంస్థలో స్కాలర్ ట్రైనీగా ఉద్యోగాన్ని పొందినట్లు కళాశాల వైస్ చైర్మన్ సి.చక్రధ రరెడ్డి ఒ ప్రకటనలో తెలిపారు. విప్రో ఇంటిగ్రేటెడ్ లెర్నింగ్ ప్రోగ్రా మ్ విద్యార్థులకు ఐటీ రంగంలో అద్భుతమైన కెరీర్‌ను ప్రారంభించే అవకాశాన్ని కల్పించడమే కాకుండా, ఉన్నత విద్యను కూడా సమాంతరంగా కొనసాగించే సౌకర్యాన్ని అందిస్తుందని ఈ ప్రోగ్రామ్‌లో ఉద్యోగం పొందడం అత్యంత ప్రతిభావం తులైన విద్యార్థు లకు మాత్రమే సాధ్యమవుతుందని అలాగే విద్యార్థి కృషి, పట్టుదలతో పాటు మన కళాశాల అందిస్తున్న నాణ్యమైన విద్యకు ఇది నిదర్శ నమని తెలిపారు. అనంతరం ఉద్యోగానికి ఎంపికైన విద్యార్థికి హృద యపూ ర్వక అభినం దనలు తెలుపుతూ విద్యార్థి భవిష్యత్తు విద్యా మరియు వృత్తి ప్రయాణం విజయవంతంగా సాగాలని మనసారా కోరుకుంటున్నామని తెలిపారు. ఈ కార్యక్రమంలో కళాశాల ప్రిన్సిపాల్ డా.ఎన్.ఎ.వి.ప్రసాద్, ఏవో.ఎ.శ్రీనాథ్, ప్లేస్మెంట్ అధికారి యస్.సాయిరాం, అధ్యాపకులు, విద్యార్థిని విద్యార్థులు పాల్గొన్నారు.

నియామక పత్రం అందజేస్తున్న సంస్థ ప్రతినిధులు

సెలవుల్లో పాఠశాలలు నిర్వహిస్తే చర్యలు తప్పవు

అనంతపురం న్యూటౌన్, సెప్టెంబర్ 22 ప్రభాతవార్త

ప్రస్తుతం దసరా సెలవులను విద్యాశాఖ ప్రకటించిందని, కావున ఈ నెల 22 నుంచి అక్టోబర్ 2 వరకు సెలవులు కొనసాగుతాయని ఈ సమయంలో ప్రైవేట్ పాఠశాలల యాజమాన్యాలు, ప్రిన్సిపాళ్లు, ప్రధానోపాధ్యాయులు దృష్టిలో ఉంచుకుని పాఠశాలల నిర్వహణ చేపడితే వారిపై కచ్చితంగాచర్యలు తీసుకునే అవకాశం ఉందని జిల్లా విద్యాశాఖ అధికారి యం.ప్రసాద్‌బాబు ఒక ప్రకటనలో తెలిపారు.

అదనపు సీట్లకు అనుమతి రాలేదు

అనంతపురం న్యూటౌన్, సెప్టెంబర్ 22 ప్రభాతవార్త

డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ గురుకుల పాఠశాలల్లో ఐదో తరగతి అదనపు సీట్లు కోసం ఆర్థిక శాఖ నుంచి అనుమతి రాలేదని సెక్రెటరీ ఈనెల ఒకటో తేదీ తెలియజేశారని డీసీఓ జయలక్ష్మి సోమవారం ఒక ప్రకటనలో తెలిపారు. ప్రస్తుత విద్యా సంవత్సరంలో ఐదో తరగతి సీట్ల కోసము ఎక్కువ డిమాండ్ ఉండడంతో వసతి ఉన్న గురుకుల పాఠశాలల్లో బాలికలకు మొత్తం 140 అదనపు సీట్లు కోసం అనుమతి కోసం జిల్లా కలెక్టర్లకు ఫైల్స్ పంపించడం జరిగింది. జిల్లా కలెక్టర్లు అనుమతి ఇచ్చారని, అలాగే సెక్రెటరీ కూడా అనుమతి ఇచ్చారని, అయితే ఇందుకు ఆర్థిక శాఖ నుండి అనుమతి రాలేదని సెక్రెటరీ ఈనెల ఒకటో తేదీ తెలియజేశారని తెలిపారు.

విద్యార్థులకు మరుగుదొడ్ల నిర్మాణానికి భూమి పూజ

కూడేరు,

సెప్టెంబర్ 22 ప్రభాతవార్త

స్థానిక మండల కేంద్రంలోని, ఎస్సీ బాయ్స్ హాస్టల్ యందు విద్యార్థుల అవసర నిమిత్తం మరుగుదొడ్ల నిర్మాణానికి మండల అభివృద్ధి అధికారి కుల్లాయిస్వామి సోమవారం భూమి పూజ చేశా రు. ఈ సందర్భంగా ఆయన మా ట్లాడుతూ మూడు లక్షల రూపాయల వ్యయంతో స్వచ్ఛ భారత్ మిషన్ గ్రాంట్ కింద మరుగుదొడ్ల నిర్మాణం చేపట్టినట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో కూడేరు గ్రామపంచాయతీ సర్పంచ్ మీనుగ లలితమ్మ, హాస్టల్ వార్డెన్ కే ఆదినారాయణ, ఆర్డబ్ల్యుఎస్ ఏ ఈ నాగదివ్య, ఉపాధి హామీ ఎపిఓ పోలేరయ్య తదితరులు పాల్గొన్నారు..

భూమి పూజ చేస్తున్న దృశ్యం

రైతులకు పూర్తిస్థాయిలో యూరియా అందించాలి

కూడేరు, సెప్టెంబర్ 22 ప్రభాతవార్త

మండలంలోని రైతులకు పంపిణి చేస్తున్న యూరియాను పూర్తి స్థాయిలో అందించాలని రైతు సంఘము మండల కార్య దర్శి రమణ సిపిఐ మండల సహా య కార్యదర్శి మలరాయుడు డిమాండ్ చేశారు. సోమవారం కూడేరులో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో మా ట్లాడుతూ.. యూరియా సకాలంలో అందరికి అందక పోవడంతో రైతులు పెర్టి లైజర్ షాప్ లను ఆశ్రయించి అధిక మొ త్తానికి కొనుగోలు చేస్తున్నారన్నారు. దీనితో రైతులు మరింత అప్పుల ఊబిలో కూరుకు పోయారన్నారు..వెంటనే ప్రభుత్వం స్పందించి రైతులకు పూర్తి స్థాయిలో యూరియా అందించాలని డిమాండ్ చేశారు లేనిచో రైతులతో కలిసి ఆందోళన కార్యక్రమం చేపడుతామని హెచ్చరించారు. ఈకార్యక్రమంలో సిపిఐ నాయకులు సంజీవపురం వెంకటేష్ తదిత రులు పాల్గొన్నారు.

మాట్లాడుతున్న రైతు సంఘం నాయకులు

29న కేంద్ర కార్యాలయాలు ముట్టడి

అనంతపురం న్యూటౌన్, సెప్టెంబర్ 22 ప్రభాతవార్త

ఆర్డీటి పరిరక్షణ కమిటీ ఆధ్వర్యంలో ప్రెస్ క్లబ్‌లో తెలియజేసిన షెడ్యూల్ తేదీల మార్పు జరుగుతోందని ఆర్డీటి అఖిల పక్ష కమిటీ కన్వీనర్ సాకే హరి ప్రకటనలో తెలిపారు. అఖిలపక్ష కమిటీ రౌండ్ టేబుల్ సమావేశంలో కేంద్ర కార్యాలయాల ముట్టడి కార్యక్రమాన్ని 23వ తేదీ ప్రకటించామని సమయ భావం, కొందరి సూచన మేరకు 29వ తేదీ సోమవారంకు మార్చినట్లు తెలిపారు.

కృషి, పట్టుదలే విజయానికి సోపానాలు - శింగనమల సర్కిల్ ఇన్స్‌స్పెక్టర్ కౌలుట్లయ్య

శింగనమల, సెప్టెంబర్ 22 ప్రభాతవార్త

కృషి, పట్టుదలే విజయానికి సోపానాలు అని శింగనమల సర్కిల్ ఇన్స్‌స్పెక్టర్ కౌలుట్లయ్య పేర్కొన్నారు. సోమవారం మండల పరిధిలోని చిన్న జలాల పురం గ్రామంలో ఇటీవల కానిస్టేబుల్ ఉద్యోగాలకు ఎంపికైన అభ్య ర్థులకు గ్రామానికి చెందిన టిడిపి నాయకులు పట్నం నగేష్ ఆధ్వర్యంలో ఘనంగా సన్మానించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా శింగనమల సర్కిల్ ఇన్స్‌స్పెక్టర్ కౌలుట్లయ్య హాజరయ్యారు. ఈ సందర్భ ంగా ఆయన మాట్లాడుతూ.. గ్రామీణ ప్రాంతాలలో యువత కష్టపడి ప్రభుత్వ ఉద్యోగం సాధిం చినందుకు ఆయన అభినందించారు. భవిష్య త్తులో మరింత ఉన్నత స్థాయికి ఎదిగి తమ కన్న తల్లిదండ్రులకు, పుట్టిన గ్రామానికి మంచి పేరు తీసుకుని రావాలని ఆయన ఆకాంక్షించారు. నేటి సమాజంలో విపరీ తమైన పోటీతత్వం ఉందని, ఈ సమయంలో ప్రభుత్వ ఉద్యోగం సంపా దించి నందుకు అభినందిస్తున్నట్లు తెలియజేశారు. అనం తరం టిడిపి నాయ కులు పట్నం నగేష్ మాట్లాడుతూ.. యువత ఒక ప్రణా ళిక ప్రకారం చదివి, సాధన చేసి తాము అనుకున్న లక్ష్యాలను చేరుకోవాలన్నారు. ఈ సందర్భంగా కానిస్టే బుల్ ఉద్యోగాలకు ఎంపికైన ఎన్.రాజ్‌కుమార్, బి.నరేష్, పి.వన జాక్షి, ఎం.రాజేశ్వరి, బి.చిన్న వెంకటేష్ నాయక్‌లను ఘనంగా సత్కరించారు. ఈ కార్యక్ర మంలో టిడిపి గ్రామ నాయకుడు వెంకటరమణ, ఎమ్మార్పిఎస్ నా యకులు ఓబులేసు, గ్రామస్తులు, అభ్యర్థుల తల్లిదండ్రులు పాల్గొన్నారు.

మాట్లాడుతున్న శింగనమల సర్కిల్ ఇన్స్‌స్పెక్టర్ కౌలుట్లయ్య

కానిస్టేబుల్ ఉద్యోగాలకు ఎంపికైన యువతను సన్మానిస్తున్న దృశ్యం

దసరా శరన్నవరాత్రి ఉత్సవాలు ప్రారంభం - శ్రీ తిపుర సుందరీదేవిగా శ్రీ పెద్దమ్మ అమ్మవారు

పామిడి, సెప్టెంబర్ 22 ప్రభాతవార్త

పట్టణంలోని శ్రీ వాసవి కన్యకాపరమేశ్వరి, శ్రీ అంబాభవాని, శ్రీ అంకా లమ్మ కుంటెమ్మ, అనుంపల్లి ఒడ్డుగట్టి సుంకులమ్మ, ఓబుళాపురంలోని శ్రీ పెద్దమ్మ అమ్మవార్ల దేవాలయాల్లో సోమవారం దసర శరన్నవరాత్రి ఉత్స వాలు అత్యంత ఘనంగా ప్రారంభమయ్యాయి. ఉదయం ఆర్యవైశ్య సం ఘం అధ్యక్షులు ఇల్లూరు ఉపేంద్ర ఆధ్వర్యంలో మేళతాలలతో శ్రీ భోగేశ్వరస్వామి దేవాలయంలో పెన్నానది నీటికి గంగపూజ చేసి ఆ నీటిని వెండి బిందేలతో ప్రదర్శనంగా తీసుకొచ్చి శ్రీ కన్యకాపరమేశ్వరి అమ్మవారికి అభిషేకం చేశారు. శ్రీ మత్కన్యకాపరమేశ్వరిదేవి శరన్నవరాత్రుల ఉత్సవాలను పురస్కరించుకుని శ్రీ కన్యకాపరమేశ్వరీ అమ్మవారు శ్రీ బాల త్రిపుర సుందరీదేవిగా భక్తులకు దర్శనమిచ్చారు. అమ్మవారి ప్రత్యేక అలంకరణ పలువురిని ఆకట్టుకోగా శ్రీ వాసవి మాతృమండలి సభ్యులు పూజలు చేపట్టారు. లలిత సహస్ర నామ పారా యణం గావించి మణిద్విప మర్దన పూజలు జరిపారు. శ్రీ బాల త్రిపుర సుందరీదేవిగా దర్శనమిస్తున్న శ్రీ కన్యకాపరమేశ్వరి అమ్మవారిని దర్శించు కున్న భక్తాదులు తీర్థప్రసాదాలను స్వీకరించారు. ఆర్యవైశ్యసంఘం వారు అన్నమాచార్య సంకీర్తనగానం చేసి కుంకుమ అర్చన చేసిన అనంతరం భక్తుల కు అల్పా హారం అందించారు. ఇదిలావుండగా మండల పరదిలోని ఓబుళా పురంలో వెలసిన శ్రీ పెద్దమ్మ అమ్మవారు శ్రీ త్రిపుర సుందరీదేవిగా దర్శన మివ్వగా భక్తాదులు పూజలు చేపట్టి అమ్మవారి కృపకు పాత్రులయ్యారు.

శ్రీ త్రిపుర సుందరిదేవిగా దర్శనమిస్తున్న శ్రీ కన్యకాపరమేశ్వరి , శ్రీ పెద్దమ్మ అమ్మవార్లు.

వైద్య సేవలను ప్రతి ఒక్కరు వినియోగించుకోవాలి

బి.జె.పి మండల అధ్యక్షులు చంద్రమోహన్‌రెడ్డి

బుక్కరాయసముద్రం, సెప్టెంబర్ 22 ప్రభాతవార్త

గ్రామాల్లో నిర్వహించే వైద్య సేవలను ప్రతి ఒక్కరు వినియోగించు కోవాలని బిజెపి మండల అధ్యక్షులు బీమిరెడ్డిగారి చంద్రమోహన్‌రెడ్డి తెలిపారు. సోమవారం బుక్కరాయసముద్రం పంచాయితీ పరిదిలోని కొట్టాల పలి గ్రామ సచివాలయం 2 నందు స్వస్థ నారి సశక్త్ పరివార్ అబియాన్ కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమానికి బిజెపి మండల అధనయక్షులు చంద్రమోహన్‌రెడ్డి, డాక్టర్ తేహరున్నిష పాల్గొని వైద్య శిబిరాన్ని ప్రారం భించారు. ఈ కార్యక్ర మానికి వారితోపాటు బిజెపి రాష్ట్ర ఉపాధ్యక్షులు కాపు రామచంద్రరెడ్డి, బిజెపి జిల్లా అధ్యక్షులు కొనకొండ్ల రాజేష్, రాష్ట్ర కార్యదర్శి శ్రీనివాసులు, జిల్లా ప్రధానకాం ్యదర్శి అకోక్‌రెడ్డి, ఎస్సీ మోర్చ స్టేట్ వైస్ ప్రెసిడెంట్ శివశంకర్ పాల్గొన్నారు. ఈ సందర్భంగా వారు మాట్లడుతూ స్వస్థి నారి సశక్తి పరివార్ అభియాన్ లో భాగంగా సెప్టెంబర్ 17 నుండి అక్టోబర్ వరకు సచివాలయాల వారిగా వైద్యశిబిరాలు నిర్వహించడం జరుగు తుంద న్నారు. అసంక్రమిత వ్యాధులైన బిపి, షుగర్, క్యాన్సర్ కోసం మహిళలకు స్క్రీనింగ్, కిశోర్ బాలి కలకు ఆరోగ్య పరీక్షలు క్షయ, వ్యాధి స్క్రీని ంగ్, గర్భిణీ స్త్రీలకు మధుమే హం, హైపర్ టెన్షన్, రక్తహీనత పరీక్షలు చేయ డమై నది. అవసరమైన వారికి మం దులు పంపిణీచే శారు. ప్రమా దక స్థాయిని గుర్తించి జిల్లా ఆసుపత్రికి రెఫ ర్‌చేయ డమైనది. ఈ కార్యక్ర మంలో ఎంపిటీసీ ఆదిశేషమ్మ, మాజీ సర్పంచు అక్కులప్ప, సిహెచ్ఓ మోహ న్‌రావు, సూపర్వైజర్స్ విజయ లక్ష్మి, సత్యనారాయణ, జానీరాజ్, ఫాతి మా, హెల్త్ అసిస్టెంట్ ధనుంజ య్య, శివానంద, తదితరులు పాల్గొన్నారు.

వైద్యశిబిరంలో మాట్లడుతున్న బిజెపి నాయకులు

ఘనంగా పరిటాల శ్రీరామ్ జన్మదిన వేడుకలు

ఆత్మకూరు,

సెప్టెంబర్ 22 ప్రభాతవార్త

టిడిపి ధర్మవరం నియోజకవర్గ ఇంఛార్జ్ పరిటాల శ్రీరాం జన్మదిన వేడుకలును మండల కేంద్రంలోని తెలుగుదేశం పార్టీ కార్యాలయంలో సోమవారం మండల తెదేపా నాయ కులు, కార్యకర్తలు ఘనంగా నిర్వహిం చారు. పరిటాల శ్రీరాం ఆయురారో గ్యాలతో కలకాలం వర్ధిల్లాలని ఆల యంలో పూజలు చేసి, తెదేపా కార్యాలయంలో నాయకులు, కార్యకర్తలు కేక్‌కట్ చేసి పరిటాల శ్రీరాం జన్మదిన వేడుకలు ఘనంగా చేపట్టారు .అనం తరం తెదేపా మండల ప్రధాన కార్యదర్శి గుండారపు నరసింహచౌం ్ర, నియోజ కవర్గ వాల్మీకి సాధికార కమిటీ అధ్యక్షులు కందుల ఓబుళపతి ,మాజీ బి,సి సెల్ ఉపాధ్యక్షులు మండల అక్కులన్న ఆధ్వర్యంలో మండల కేంద్రంలోని ప్రభుత్వ ఆసుపత్రిలో గల రోగులకు పండ్లు, బ్రెడ్లు పంపిణీ చేశా రు. ఈ కార్యక్రమంలో మాజీ జడ్‌పిటిసి కుళ్ళాయప్ప, మండల తెదేపా నాయ కులు రామదాసు, మూడిండ్ల ఆదెప్ప, తిక్కస్వామి, సింగంపల్లి శివ, ఉమా పతి, ఓబుళపతి, రామన్న, మండల కార్యకర్తలు, నాయకులు తదితరలు పాల్గొన్నారు.

రోగులకు పండ్లు,బ్రెడ్లు పంపిణీ చేస్తున్న తెదేపా నాయకులు

పంటకోత ప్రయోగాలపై శిక్షణ కార్యక్రమం

ఆత్మకూరు,

సెప్టెంబర్ 22 ప్రభాతవార్త

మండల కేంద్రంలోని వ్యవ సాయ కార్యాలయంలో వ్యవసా యశాఖ ఆధ్వ ర్యంలో ఆత్మకూ రు మండలంలోని రైతు సేవా కేంద్రం సిబ్బందికి పంట కోత ప్రయోగాలపై శిక్షణ కార్యక్రమం నిర్వహించడం జరిగింది. ఈ సందర్భ ంగా ఏర్పాటుచేసిన శిక్షణ కార్యక్రమ ంలో పంటకోత ప్రయోగాల యొక్క ప్రాముఖ్యతపై అవగాహన కల్పించారు. మండల సహాయక గణాంక అధికారిని మమత, మండల వ్యవసాయాధికారి జ్యోతి విజయ్‌కుమార్, మాట్లాడుతూ ఖరీఫ్‌లో పంటలో దిగుబడులను అంచనా వేయుట నిమిత్తం పంటకోత ప్రయోగాలు నిర్వహించడం జరుగుతుందని, పంటకోత ప్రయోగాలను సక్రమంగా నిర్వహించాలని రైతు సేవా కేంద్ర సిబ్బందికి సూచించారు. ఈ శిక్షణ కార్యక్రమంలో ఏఈఓలు అక్కమ్మ, రాము, గ్రామ స్థాయి రైతు సేవా అధికారులు, తదితరులు పాల్గొన్నారు.

పంటకోత ప్రయోగాలపై శిక్షణా సమావేశం

వాహనాలను తనిఖీ చేసిన ఎస్ఐ లక్ష్మణరావు

ఆత్మకూరు సెప్టెంబర్ 22 ప్రభాతవార్త

మండల కేంద్రంలో వాహనాను స్థానిక ఎస్ఐ లక్ష్మణరావు సోమవారం తనిఖీ చేశారు. ఈ సందర్భంగా ఎస్ఐ మాట్లాడుతూ సరైన ప్రతాలు లేని వాహనాల

తోపుదుర్తి భాస్కర్‌రెడ్డి చిత్రపటానికి నివాళులు అర్పించిన నేతలు

- కుటుంబీకులకు పరామర్శ

తోపుదుర్తి భాస్కర్‌రెడ్డి చిత్రప టానికి నివాళులు అర్పి స్తున్న మాజీ మంత్రి జెసి దివాకర్‌రెడ్డి

తోపుదుర్తి భాస్కర్‌రెడ్డి వైకుంఠ సమారాధన కార్యక్రమానికి హాజరైన నేతలు

అనంపురం సిటీ,

సెప్టెంబర్ 22 ప్రభాతవార్త

వైఎస్ఆర్ కా ంగ్రెస్ సీనియర్ నేత భాస్కర్‌రెడ్డి చిత్రపటానికి నేతలు, సన్నిహితులు నివాళులు అర్పించి, కుటుంబీకులను పరామర్శించారు. ఇటీ వల గుండెపోటుతో మృతి చెందిన వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ సీనియర్ నేత, మాజీ జడ్పి చైర్మన్ కవితమ్మ భర్త తోపుదుర్తి భాస్కర్‌రెడ్డి వైకుంఠ సమా రాధనను నగరంలోని వారి నివాసంలో సోమవారం నిర్వహించారు.

కార్యక్రమానికి మాజీ మంత్రులు జేసి దివాక ర్‌రెడ్డి, సాకే శైలజానాథ్, మాజీ ఎమ్మెల్యేలు అనంత వెంకటరామిరెడ్డి, తోపు దుర్తి ప్రకాష్‌రెడ్డి, భూమన కరుణాకర్‌రెడ్డి, విశ్వేశ్వర్‌రెడ్డి, కాపు రామ చం ద్రారెడ్డి, జడ్పి చైర్మన్ బోయ గిరిజమ్మ, నగర మేయర్ వసీం, కర్నూలు మహిళ నేత చెల్లా శ్రీలక్ష్మితోపాటు సీనియర్ జర్నలిస్టు రామచంద్రారెడ్డి, రచయిత భూమణ్‌తోపాటు పెద్ద ఎత్తున నాయకులు, వారి సన్నిహితులు పాల్గొని తోపుదుర్తి భాస్కర్‌రెడ్డి చిత్ర పటానికి పూలమాలలు వేసి నివాళులు అర్పించారు. ఆయన సతీమణి, మాజీ జడ్పి చైర్మన్ కవితమ్మను పరామర్శించారు. తోపుదుర్తి భాస్కర్‌రెడ్డితో తమకున్న అనుబంధాన్ని ఈ సందర్భంగా వారు గుర్తు చేసుకున్నారు.

సెపక్ తక్రా రాష్ట్రస్థాయి పోటీల విజేత కృష్ణా జిల్లా

ద్వితీయ స్థానంలో నిలిచిన అనంతపురం బాల బాలికల జట్లు - ఉరవకొండలో ముగిసిన సెపక్ తక్రా రాష్ట్రస్థాయి పోటీలు

ఉరవకొండ, సెప్టెంబర్ 22 ప్రభాతవార్త

సెపక్ తక్రా 28వ సబ్ జూనియర్ అంతర్ జిల్లాల బాల బాలికల రాష్ట్ర స్థాయి పోటీ లలో కృష్ణ జిల్లా బాల బాలికల జట్లు విజేతలుగా నిలిచాయి. అనంతపురం జిల్లా జట్లు ద్వితీ య స్థానంతో సరిపె ట్టుకున్నా యి. ఉరవకొండ పట్టణంలోని జిల్లా పరిషత్ సెంట్రల్ ఉన్నత పాఠశాలలో రెండు రోజులఎ ాటు కొనసాగిన రాష్ట్రస్థాయి పోటీలు సోమవారం ముగిసాయి. ఈ సందర్భ ంగా పాఠశాలలో జరిగిన పోటీల ముగింపు, బహుమతుల ప్రధానోత్స వ కార్యక్రమానికి పాఠశాల ప్రధానోపాధ్యాయురాలు రాజేశ్వరి అధ్యక్షత వహి ంచగా సెపక్ తక్రా అసోసి యేషన్ రాష్ట్ర కార్యదర్శి జి. శ్రీనివాసరావు, జిల్లా చైర్మన్ సప్తగిరి మల్లికా ర్జున, అధ్యక్షులు ఎం.ఎన్. షాహిన్, ఎస్.ా రిక్రి యేషన్ క్లబ్ ఉపాధ్ యక్షులు ఎం.ఎర్రిస్వామి నాయుడు, సభ్యులు మోపిడి గోవిందు, ప్యాపిలి జయన్న తదితరులు ము ఖ్య అతిథులుగా హాజరై మొదటి, ద్వితీయ స్థానంలో నిలిచిన జట్లకు కప్పులు, బహు మతు లు, వ్యక్తిగత మెడల్స్ అంద జేశారు. పోటీల ఆర్గనైజర్, పిడి సి. మారుతి ప్రసాద్, వ్యా యామ ఉపాధ్యా యులు పుల్లా రాఘవేంద్ర, కె.నాగరాజు, పి. ప్రభాకర్, మంజునాథ్, జనార్ధన్, శివకుమార్, రాయుడు, కృష్ణ, నాగేంద్ర తదితరులు పాల్గొన్నారు.

బాలుర విభాగంలో విజేతలుగా నిలిచి ట్రోఫీ అందుకుంటున్న కృష్ణా జిల్లా జట్టు

ద్వితీయ స్థానంలో నిలిచి కప్పు అం దుకుంటున్న అనంతపురం జిల్లా జట్టు

బాలికల విభాగంలో విజేతలుగా నిలిచి ట్రోఫీ అందుకుంటున్న కృష్ణా జిల్లా జట్టు

రాయదుర్గంలో ఆగిన టిడ్కో ఇళ్ల నిర్మాణాలను పూర్తి చేయండి

రాష్ట్ర శాసనసభకు ఎమ్మెల్యే కాలవ విజ్ఞప్తి

రాయదుర్గం సెప్టెంబర్ 22 ప్రభాత వార్త

రాయదుర్గంలో అర్ధాంతరంగా ఆగిపోయిన టిడ్కో ఇళ్ల నిర్మాణాన్ని పూర్తిచేసి లబ్ధిదారులకు అందించేలా చర్యలు తీసుకోవాలని ఎమ్మెల్యే కాలవ శ్రీనివాసులు పేర్కొన్నారు. రాష్ట్ర శాసనసభలో సోమవారం ఆయన టిడ్కో నిర్మాణం గురించి మాట్లాడారు. గత టిడిపి పాలనలో (2014 19) ప్రభు త్వం పేదలకు బహుళ అంతస్తుల నిర్మాణాలు నిర్మించి ఇవ్వాలన్న ఉద్దేశంతో టిడ్కో గృహాలను చేపట్టిన విషయాన్ని ఆయన గుర్తు చేశారు. చాలా ప్రాంతాల్లో 80 నుంచి 95 శాతం వరకు పనులు పూర్తి చేయగలి గినట్లు తెలియజేశారు. అయితే 2019లో అధికారంలోకి వచ్చిన వైకాపా ప్రభుత్వం వీటిని పూర్తిగా నిర్లక్ష్యం చేసిందని ఆరోపించారు. చాలా ప్రాంతాల్లో అర్ధాం తరంగా ఆగిపోయిన నిర్మాణాలకు రంగులు మార్చి అలాగే వదిలేసిం దన్నారు. దాంతో పేదలు బహుళ అంతస్తుల్లో నివసించేలా చూడాల న్న టిడిపి ప్రభుత్వ ఆశ యాన్ని నీరుగార్చిందన్నారు. రాయ దుర్గం పట్టణంలో దాదాపు 1791 ఇంటి నిర్మాణాలు 80 నుంచి 90 శాతం మధ్య ఆగిపోయాయని వివరిం చారు. వీటిలో ఎక్కువ భాగం తలు పులు, కిటికీలు బిగిస్తే నివాసా నికి అనుకూలంగా ఉంటాయ ని తెలియ జేశారు. ప్రస్తుత కూటమి ప్రభుత్వంలో వీటిని పూర్తి చేసి నాటి టీడీపీ ప్రభుత్వ సంకల్పం సాకారమయ్యేలా చూడాలని ఆయన విజ్ఞప్తి చేశారు.

నాణ్యమైన పరిష్కారం చూపండి : జిల్లా కలెక్టర్ ఏ. శ్యాంప్రసాద్

పుట్టపర్తి(కలెక్టరేట్) , సెప్టెంబర్ 15 , ప్రభాతవార్త

తమ సమస్యలు పరిష్కారం అవుతాయని ఎంతో ఆశతో వచ్చే అర్జీదా రుల సమస్యలకు అర్జీదారుడు సంతృప్తిచెందేలా నాణ్యమైన పరిష్కారం చూపాలని అన్ని శాఖల అధికారులను జిల్లా కలెక్టర్ ఎ. శ్యాంప్రసాద్ ఆదేశించారు. సోమవారం కలెక్టరేట్లోని ప్రజా సమస్యల పరిష్కార వేదిక సమావేశపుహాల్లో పిజిఆర్ఎస్ కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్ర మానికి జిల్లా కలెక్టర్ ఏ. శ్యాంప్రసాద్ తోపాటు జాయింట్ కలెక్టర్ అభిషేక్ కుమార్, ఇంఛార్జి డిఆర్వో సూర్యనారాయణ రెడ్డి పుట్టప ర్తి ఆర్డీవో సువర్ణ, హాజరై ప్రజల నుండి మొత్తం 243 అర్జీలు స్వీకరించారు. వాటిపై తగు చర్య తీసుకొని పరిష్కరించు నిమిత్తం సంబంధిత శాఖల అధికారులకు కలెక్టర్ ఎండార్స్ చేయడం జరిగింది.

ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ ఏ. శ్యాంప్రసాద్ మాట్లాడుతూ, ఫిర్యాదుదారుల విజ్ఞప్తులను సంబంధిత అధికా రులు క్షేత్ర స్థాయిలో క్షుణ్ణంగా పరిశీలించి పారదర్శకంగా విచారణ చేసి, అర్జీదారుడు సంతృప్తిచెందేలా నిర్ణీత గడువులోపు తప్ప నిసరిగా పరిష్కరి ంచాలన్నారు. పెండింగ్ బియాండ్ ఎస్ఎల్ఏ, రీఓపెని ంగ్.. లేకుండా అర్జీదారుడు సంతృప్తి చెందేలా అర్జీలను పరిష్కరించాలన్నా రు. జిల్లాలోని వివిధ ప్రాంతాల నుండి ప్రజలు భూ సమస్యల పరిష్కారం, రేషన్ కార్డులు, ఇంటి పట్టాల మంజూరు, పెన్షన్ ల మంజూరు తదితర అంశాలతో కూడిన వినతులను సమర్పించారు.

ఫిర్యాదులు స్వీకరిస్తున్న జిల్లా కలెక్టర్ శ్యాంప్రసాద్

ఆర్డిటి పరిరక్షణ ఉద్యమానికి వైసిపి సంపూర్ణ మద్దతు

- వైసిపి జిల్లా అధ్యక్షులు అనంత వెంకటరామిరెడ్డి

అనంతపురం సిటీ, సెప్టెంబర్ 22 ప్రభాతవార్త

ఆర్డిటికి ఎఫ్‌సిఆర్ఏ కొనసాగించేందుకై ఒత్తిడి తీసుకురావడంలో భాగంగా ఆర్డిటి పరిరక్షణ కమిటీ ఆధ్వర్యంలో నిర్వహించనున్న పోరాటాలకు వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ మద్దతుగా నిలుస్తుందని వైసిపి జిల్లా అధ్యక్షులు అనంత వెంకటరామిరెడ్డి పేర్కొన్నారు. వైసిపి జిల్లా కార్యాలయంలో మాజీ ఎమ్మెల్యే విశ్వేశ్వర్‌రెడ్డి, మాజీ ఎంపి తలారి రంగయ్య, ఇతర పార్టీ నేతలతో వైసిపి జిల్లా అధ్యక్షులు అనంత వెంకటరామిరెడ్డి సోమవారం సమావేశం అయ్యారు. ఈ సందర్భంగా అనంతపురం కేంద్రంగా గత 56 ఏళ్లుగా ఆర్డిటి సేవలను కొనసాగిస్తోందని కేంద్ర ప్రభుత్వం ఎఫ్‌సిఆర్ఏను పునరుద్ధరించక పోవడం వల్ల ఆయా సేవలపై తీవ్ర ప్రభావం చూపే అవకాశం ఉందన్నారు. కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు నిర్లక్ష్య వైఖరి కారణంగా ఆర్డిటి ద్వారా పేద ప్రజలకు సేవలు అందకపోవడంతోపాటు వాటిపై ఆధారపడ్డ వేలాది కుటుంబాలపై ప్రభావం చూపే అవకాశం ఉందని పేర్కొన్నారు. ప్రధానంగా విద్య, వైద్య రంగాలలో ఎఫ్‌సిఆర్ఏ కొనసాగించక పోవడం వల్ల పేదలకు విద్య, వైద్యం దూరమయ్యేపరిస్థితి ఏర్పడుతుందన్నారు. ఆర్డిటి పరిరక్షణ కమిటీ ప్రత్యక్ష కార్యచరణను ప్రకటించిన ఉద్యమ కార్యచరణకు వైసిపి సంపూర్ణ మద్దతు ఇవ్వడంతో పాటు ప్రత్యక్షంగా పాల్గొంటా మని వారు పేర్కొన్నారు. కార్యక్రమంలో పలువురు వైసి పి నేతలు పాల్గొన్నారు.

వైసిపి పార్టీ నేతలతో చర్చిస్తున్న వైసిపి జిల్లా అధ్యక్షులు అనంత వెంకటరామిరెడ్డి

స్వర్ణ ఆంధ్ర-స్వచ్ఛ ఆంధ్ర కార్యక్రమం భాగంగా టెర్రస్ గార్డెనింగ్‌పై అవగాహన

అనంతపురం న్యూటౌన్, సెప్టెంబర్ 22 ప్రభాతవార్త

స్వర్ణ ఆంధ్ర-స్వచ్ఛ ఆంధ్ర కార్యక్రమం భాగంగా, గవర్నమెంట్ కాలేజ్ (ఆటోనమస్), అనంతపురం లోని వృక్షశాస్త్ర విభాగం ఆధ్వర్యంలో సెప్టెంబర్ 22, 2025న టెర్రస్ గార్డెనింగ్ అవగాహన కార్యక్రమం నిర్వహించబడింది. టెర్రస్ గార్డెనింగ్‌పై సోమవారం అవగాహన కార్యక్రమాన్ని ఏర్పాటు చేశారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా హాజరైన డా.డి.రఘురాములు (వృక్ష శాస్త్ర విభాగ లెక్చరర్) టెర్రస్ గార్డెన్ ప్రాముఖ్యత, లాభాలు, ఆర్థిక విలువలు వంటి అంశాలపై విశదంగా వివరించారు. ప్రస్తుతకాలంలో కేన్సర్, డయాబె టిస్, ఊబకాయం వంటి అనారోగ్య సమస్యలు పెరుగుతున్న తరుణంలో, ఇంట్లోనే టెర్రస్, కిచెన్ గార్డెన్ పెట్టుకోవడం వలన ఆరోగ్యంగా, రసాయన రహిత ఆహారం తీసుకోవచ్చని చెప్పారు. అలాగే టెర్రస్ గార్డెనింగ్ వలన ఒత్తిడి తగ్గిపోతుందని, రోజూ పచ్చదనాన్ని ఆస్వాదించడం వల్ల మానసిక ప్రశాంతత లభిస్తుందని వివరించారు. తన వ్యక్తిగత అనుభవాన్ని విద్యారు లతో పంచుకుంటూ, వాట్ యు ఈట్ వాట్ యు గ్రో అనే నినాదాన్ని పేర్కొన్నారు. ఈ కార్యక్రమానికి వృక్షశాస్త్ర విభాగాధిపతి డా.ఈ.శ్రీదేవి గారు మరియు కాలేజ్ ప్రిన్సిపాల్ డా. పి. పద్మశ్రీ గారు అనుమతి, మార్గదర్శ కత్వం అందించారు. అలాగే డా.బ్రిందా(రసాయన శాస్త్ర విభాగ లెక్చరర్) కూడా విద్యార్థులకు పచ్చదనం ప్రాధాన్యం, పర్యావరణ పరిరక్షణపై అవగాహన కల్పించారు. ఈ కార్యక్రమాన్ని ఎం.విష్ణుప్రియ గారు (వృక్షశాస్త్ర విభాగ లెక్చరర్ ఎన్ఎస్ఎస్ యూనిట్-2 కార్యక్రమ అధికారి), అమృతలక్ష్మి (ఇన్‌చార్జ్) సమన్వయం చేశారు.

అవగాహన కల్పిస్తున్న దృశ్యం

జిల్లాలో పెండింగ్‌లో ఉన్న ఎస్సీ, ఎస్టీ కేసులపై దృష్టి పెట్టాలి

- కెవిపిఎస్ రాష్ట్ర అధ్యక్షులు, జిల్లా కార్యదర్శి ఓ.నల్లప్ప

అనంతపురం, సెప్టెంబర్ 22 ప్రభాతవార్త బ్యూరో

జిల్లాలో పెండింగ్‌లో ఉన్న ఎస్సీ, ఎస్టీ కేసులపై దృష్టి పెట్టాలని కెవిపి ఎస్ రాష్ట్ర అధ్యక్షులు, జిల్లా కార్యదర్శి ఓ.నల్లప్ప ఒక ప్రకటన ద్వారా కోరారు. ఈ సందర్భంగా ఆయన తెలియజేస్తూ.. ఎస్సీ, ఎస్టీ అత్యాచార నిరోధక చట్టం (పిఒఎ)1989, సవరణ 2015 అమలులో పోలీసులు నిర్లక్ష్య ంకు నిలువెత్తు సాక్ష్యం 16 ఏళ్లుగా కోర్టుకు హాజరు కాకుండా, నాన్ బెయిల బుల్ వారెంట్ పెండింగ్‌లో 66 కోర్టు వాయిదాలకు రాని నిందుతున్ని సమీప భవిష్యత్‌లో అరెస్టు చేయలేమని చివరికి లాంగ్ పెండింగ్ కేసుల కింద మార్చి చేతులు దులుపుకున్న అధికారులు అనంతపురము జిల్లాలో సగ టున ఏడాదికి 105 కేసులు, ప్రతి మూడు రోజులకు ఒక దళిత, గిరిజ నులపై దాడి కేసు దళిత, గిరిజనులపై దాడులు, అత్యాచారాలు, హత్య లు, అంటరానితనం, వివక్షతలకు గురికారకుండా వారి రక్షణ కోసం జరిగన పోరాటాల వల్ల ఎస్సీ, ఎస్టీ అత్యాచార నిరోధక చట్టం 1989లో వచ్చింది. ఇది కూడా రాజ్యాంగంలోని ఆర్టికల్ 14 నుండి 21 వరకు ఉన్న వాటికి లోబడి వచ్చింది. ఏడాదికి ఏడాది దళిత, గిరిజనులపై దాడులు పెరుగుతు న్నాయి. ఒక్క అనంతపురము జిల్లాలో 2021లో 124 కేసులు, 2022లో 119, 2023లో 129 కేసులు నమోదు అయ్యాయి. సగటున ఏడాదికి 105 కేసులు కాగా ప్రతి మూడు రోజులకు ఒక కేసు నమోదు అవుతోంది. రాజకీయ, పెత్తందారుల ఒత్తిడితో అనేక కేసులు నమోదు కాకు ండా పోతు న్నాయి. కెవిపిఎస్ రాష్ట్ర కమిటి 2000 సంవత్సరంలో జరిగిన పోరాట ంవల్ల ఏర్పాటైన జస్టిస్ పున్నయ్య కమీషన్ సిఫార్సులు జిల్లాలో ఎక్కడా అమలు కాలేదు.

ఎస్సీ, ఎస్టీ అత్యాచార నిరోధక చట్టాన్ని సక్రకమంగా అమలు చేయాలని కెవిపిఎస్ ఆధ్వర్యంలో జిల్లాలో నమోదు అయిన కేసు లను అధ్యయనం చేసింది. రక్షణ చట్టాన్ని పోలీసులు నీరుగార్చుతు న్నా రని అనేక నివేదికలు తెలుపుతున్నాయి. 16 ఏళ్ళుగా పోలీసులుకు చిక్క కుండా, కోర్టుకు హాజరుకాకుండా నిందుతున్ని అరెస్టు చేయడానికి సాధ్యం కాదని చేతులెత్తేస్తే లాంగ్ పెండింగ్ కేసు కింద మార్చి ఊపిరి పీల్చుకున్న వైసం ఒక్క సారి చూద్దాం. గార్లదిన్నె పోలీస్ స్టేషన్ పరిధిలో ప్రైమ్ నెంబర్ 104/2009 6 -10-2009న మాదిగ కొండూరు మునియప్పపై సయ్యద్ బాషా దాడి చేశాడని ఐపీసీ 366 ఏ 376 ఆర్/డబ్ల్యూ 34 ఐపిసి ఎస్సీ, ఎస్టీ అత్యాచార నిరోధక చట్టం పిఓఏ యాక్ట్ 1989 సెక్షన్ 3(1) 11, 12 కింద కేసు నమోదు అయ్యింది. 4-8-2010లో ఛార్జ్ సీటు వేశారు. ఈ కేసును ఎస్సీ, ఎస్టీ అత్యాచార నిరోధక చట్టం కింద ఏర్పాటు అయిన ప్రత్యేక న్యాయస్థానానికి 37/2011లో విచారణ ప్రారంభమై 25-7-2014 నుండి 22-9-2026 వరకు వాయిదాలు జరగగా నిందితునిపై నాన్బెయిల్ బుల్ వారెంట్ ఉన్నది.

సమీప భవిష్యత్లో అరెస్టు చేయలేమని చేతులెత్తేసిన పోలీసులు : పిడబ్ల్యు 1 నుండి ఎ3 వరకు పరిశీలించబడ్డాయి. సాక్ష్యాల నమోదు

విచారణ 299 సిఆర్‌పిఎస్ పూర్తయింది. సమీప భవిష్యత్తులో నింది తులను అరెస్టు చేసే అవకాశాలు లేనందున. ఈ కేసును లాంగ్ పెండి ంగ్ రిజిస్టర్‌కు బదిలీ చేయాలని ఆదేశించబడింది. కేసును ఎల్పిసి నెం.1/14గా పరిగణిస్తూ నమోదు చేయబడింది. కేసును డిస్‌పోజ్ చేసినట్టు తీసివేత తేదీ 04-08-2017 తీర్పును ఇచ్చింది. ఈ రోజుకు కూడా నిందుతున్ని అరెస్టు చేయలేదు. ఎల్పిసి కింద నమోదు చేసినప్పటి నుండి 66 వాయిదాలు జరిగిన నాన్ బెయిలబుల్ వారెంట్ క్లియర్ కాలేదు. అటు పోలీసులు ఇటు కోర్టు అధికారులు ఎలాంటి చర్యలు తీసుకోలేదనిపిస్తున్నది. ఇప్పటికీ 16 ఏళ్లు పూర్తి అయ్యింది అయినా నిందితుడిని కోర్టుకి హాజరు పరచక పోవడం అన్యాయం, ఒక్క తాడిపత్రి సబ్ డివిజన్ పరిధిలో 93 కేసులు పెండింగ్లో ఉన్నాయి. నిందితునికి గాని జరిగే అవకాశం సమీప భవిష్యత్తులో కనఎ డడం లేదు. ఈ రిత్యా జిల్లాలో ఎస్సీ ఎస్టీ అత్యాచార నిరోధక చట్టం కింద కేసుల సత్వర పరిష్కారం అలస్యం కావడం వలస బాధ్యులైన అగ్రవర్ణాల వారు ఏదేచ్ఛగా దాడులకు తెగబడే అవకాశం ఉన్నది ఇలాంటి కేసులు వివిధ పోలీస్ స్టేషన్ల పరిధిలో ఏడు నుంచి 13 సంవత్సరాలు కావస్తున్న పరిష్కార దిశగా అధికారులు చర్యలు తీసుకోలేదు కొన్ని కేసులలో హైకోర్టు స్టే ఇచ్చింది అనే పేరుతో విచారణలో వాయిదా వేయడం తప్ప స్టే వెకేషన్కు సంబంధించి పోలీసుల వైపు నుంచి తగిన చొరవ లేదనేది అనిపిస్తున్నది ఇలా ఏళ్ల తరబడి కోర్టులో ఎస్సీ ఎస్టీ అత్యాచార నిరోధక చట్టం కింద కేసులు నడిస్తే బాధితులకు ఎలాంటి న్యాయం జరగక పోయే ప్రమాదం ఉన్నది. కోర్టుల మీద చట్టం అమలు చేసే అధికారుల మీద విశ్వాసం సన్నగిల్లి ప్రమాదం ఉన్నది. జిల్లాలో దళిత, గిరిజనులపై జరుగుతున్న దాడులపై నమోదు అయిన కేసులపై విచారణ సకాలంలో పూర్తి చేయాలి. దళిత, గిరిజనులకు రక్షణగా ఉన్న ఎస్సీ ఎస్టీ అత్యాచార నిరోధక చట్టం సక్రమంగా అమలు చేయాలి. రాజకీయ జోక్యం జపాలి. కేసలు పెండింగ్లో ఉన్న కేసులపై ప్రత్యేక శ్రద్ధ పెట్టాలి. చట్టాన్ని అమలు నిర్లక్ష్యం వహిస్తున్న అధికారులపై చర్యలు తీసుకోవాలి.

ఎన్నికల ప్రక్రియ సజావుగా జరిగేందుకు సహకరించండి

జిల్లా కలెక్టర్ ఎ. శ్యాం ప్రసాద్

శ్రీ సత్యసాయి జిల్లా, సెప్టెంబర్ 22, ప్రభాతవార్త ప్రతినిధి

ఎన్నికల ప్రక్రియ సజావుగా జరగడం లో భగంగా అన్ని రాజకీయ పార్టీల ప్రతినిధులు సహకరించాలని జిల్లా కలెక్టర్ ఎ. శ్యాం ప్రసాద్ కోరారు. సోమవారం స్థానిక కలెక్టరేట్లోని మినీ కాన్ఫరెన్స్ హాల్ నందు ఎన్నికల అధికారులతో కలిసి జిల్లాలో అన్ని గుర్తింపు పొందిన రాజకీయ పార్టీల ప్రతినిధులతో స్పెషల్ ఇంటెన్సివ్ రివిజన్ (ఎస్ ఐ ఆర్)సమావేశం నిర్వహించారు. ఇలాంటి సమావేశంన్ఇంతకు మునుపు 2002 వ సంవత్స రంలో జరగినది. ఈ సందర్భంగా జిల్లా ఎన్నికల అధికారి, జిల్లా కలెక్టర్ ఎ. శ్యాం ప్రసాద్ మాట్లాడుతూ రాజకీయ పార్టీల ప్రతినిధులతో సమావేశం నందు ఎన్నికల ప్రక్రియ సజావుగా జరగడం గురించి అన్ని రాజకీయ పార్టీల నుండి అభ్యంతరాలు మరియు సూచనలు తెలుపవ లసినదిగా కోరారు. ఈ నేపథ్యం లో రాజకీయ పార్టీలు ప్రతినిధులు తప్పులు లేని ఓటరు జాబితా తయారీ, పోలింగ్ శాతం పెంచేందుకు తీసుకోవాల్సిన చర్యలు, 1819 వయసుగల యువత ఓటు నమోదు వంటి అంశాలపై తమ సూచనలు, సలహాలు అందించాలని జిల్లా కలెక్టర్ తెలిపారు, రాజకీయ పార్టీ ప్రతినిధులు తమ పార్టీలకు చెందిన బూత్ స్థాయి ఏజెంట్లను నియమించి వాటి జాబితా లను వెంటనే సంబంధిత నియోజకవర్గ ఎన్నికల అధికారికి సమర్పిం చవలసినదిగా ఆదేశించినట్లు తెలిపారు. సుమారు 23సంవత్స రముల తరువాత ఎన్నికల సంఘం ఎస్ ఐ ఆర్ సమావేశం నిర్వహించి కనిపెట్టిందని అందుకు తగిన ఏర్పాట్లు చేయాలని అధికారులకు సృష్టించారు. ఈ కార్యక్రమం నందు బి ఎల్ ఓలు ఇంటింటికీ తిరిగి కొత్త వోటర్ల జాబితాను తయారు చేస్తారని అన్నారు. ఈ స్పెషల్ ఇంటెన్సివ్ రివిజన్ (ఎస్ ఐ ఆర్) కార్యక్రమం చాలా పకడ్బందీగా నిర్వహించాలని ఎన్నికల సంఘం వారి ఆదేశములు ఇచ్చారన్నారు. ఈ సమావేశంలో ఇంచార్జీ డీఆర్వో సూర్యనారాయణ రెడ్డి, కలెక్టరేట్ ఎన్నికల డిప్యూటీ ఎమ్మార్వో జాకీర్ హుస్సేన్, టిడిపి పార్టీ ప్రతినిధులు ఎస్. ఆదినారాయణ, బిజెపి ఎన్. కళ్యాణ్ కుమార్, కాంగ్రెస్ కె. లక్ష్మీ నారయణ, సీపీఐ (ఎం) గంగాద్రి , వైఎస్సార్ సి పి రవి నాయక్, జనసేన అబ్దుల్లా మరియు జి. సతీష్ కుమార్, ఇతర ప్రతినిదులు తదితరులు పాల్గొన్నారు.

రాజకీయ పార్టీల ప్రతినిధుల సమావేశంలో మాట్లాడుతున్న జిల్లా కలెక్టర్ శ్యాంప్రసాద్

మొక్కలను చెట్లుగా ఎదిగేంత వరకు దత్తత తీసుకోవాలి

జిల్లా కలెక్టర్ ఏ. శ్యామ్ ప్రసాద్

శ్రీ సత్యసాయి జిల్లా, సెప్టెంబర్,22, ప్రభాతవార్త ప్రతినిధి

జిల్లా వ్యాప్తంగా విరివిగా మొక్కలను నాటి వాటిని చెట్లుగా ఎదిగేంత వరకు దత్తత తీసు కోవాలని జిల్లా కలెక్టర్ ఏ. శ్యామ్ ప్రసాద్ ప్రజలకు పిలుపునిచ్చారు. సోమవారం స్థానిక కలెక్టరేట్ లోని పి జి ఆర్ ఎస్ హాల్ నందు అటవీశాఖ వన విభాగం అధికారులు కలెక్టర్, జేసీలకు మొక్కలను అందజేశారు. జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ, ఈ సంవత్సరం ప్లాంటింగ్ సీజ న్లో జిల్లాలోని అన్ని ప్రభుత్వ శాఖల అధికారులు, అనధికారులు, స్వచ్ఛంద సంస్థలు, విద్యాసంస్థలు, పౌరులు ఒక కోటి మొక్కలను విరివిగా నాటి వాటిని చెట్లుగా ఎదిగేంత వరకు దత్తత తీసు కోవాలని పిలుపునిచ్చారు. దీని కొరకు ఇప్పటికే జిల్లా వ్యాప్తంగా సామాజిక వన విభాగం ఆధ్వర్యంలోని 15 లక్షల మొక్కలను సిద్ధంగా ఉంచామన్నారు. అదనంగా ఇతర ప్రదేశాల నుండి ఈ ప్రాంతానికి అనుకూలమైన స్థానిక ప్రజలకు కావలసిన మొక్కలను ఇతర ప్రదేశాల నుండి కూడా తెప్పించుకొనుటకు మౌఖిక అనుమతులను ఇవ్వడం జరిగిందన్నారు. కావున జిల్లాలోని రైతులు, ప్రైవేటు సంస్థలు, ప్రభుత్వ శాఖల అధికారులు, అనధికారులు, ఎన్జీవోలు, విద్యాసంస్థలు, గ్రామ పంచాయతీలు మొదల గువారు వారి వారి వ్యక్తిగత మరియు సామా జిక ప్రదేశాల లో నాటడానికి కావలసిన మొ క్కల వివరాలను శ్రీ సత్య సాయి జిల్లా సామాజిక వనవి భాగం డివిజనల్ అటవీ శాఖ అధికారికి వెం టనే తెలపాల న్నారు. ప్రస్తుత వర్షాకాలంలో ఇప్పుడు అందుబాటులో ఉన్న 15 లక్షల మొక్కలను అక్టోబర్ రెండో తేదీ నాటికి నాటాలన్నారు. ఈ కార్యక్రమంలో జా యింట్ కలెక్టర్ అభిషేక్ కుమార్, జిల్లా అటవీశాఖ అధి కారి చక్రపాణి సోషల్ ఫారెస్ట్ అధికారి శ్రీని వాసులు, అధి కారు లు ఇన్చార్జి డిఆర్ ఓ సూర్యనారాయణ రెడ్డి పుట్టపర్తి ఆర్డిఓ సువర్ణ, జిల్లా అధికా రులు తదితరులు పాల్గొనా న్నారు.

కలెక్టర్, జెసి సమక్షంలో మొక్కలు అందజేస్తున్న దృశ్యం

బీసీ కులాల జనాభా ప్రాతిపదికన జనగణనలో కుల గణన చేపట్టాలి

ఈనెల 27వ తేదీ ఎన్జీవో హోం లో జరిగే రౌండ్ టేబుల్ సమావేశం జయప్రదం చేయండి

అనంతపురం కలెక్టరేట్ సెప్టెంబర్ 22 ప్రభాతవార్త

బీసీ కులాల జనాభా ప్రాతిపదికన జన గణనలో కుల గణన చేపట్టాలని ఆంధ్రప్రదేశ్లో స్థానిక సంస్థల్లో రిజర్వేషన్ల ప్రకారం సీట్లు కేటాయించాలని సిపిఐ ఆధ్వర్యంలో ఈనెల 27వ తేదీ ఎన్జీవో హోం లో సిపిఐ ఆధ్వర్యంలో చేపట్టే రౌండ్ టేబుల్ సమావేశాన్ని జయప్రదం చేయాలని సిపిఐ జిల్లా సహాయ కార్యదర్శులు సి.మల్లికార్జున, జె.రాజారెడ్డిలు పిలుపునిచ్చారు. సోమవారం నీలం రాజశేఖర్ రెడ్డి భవనం నందు విలేకరుల సమావేశంలో మాట్లాడుతూ ఆంధ్రప్రదేశ్ లో దాదాపు 143 వెనుకబడిన కులాలు ఉన్నాయని గత స్థానిక సంస్థల ఎన్నికలలో బీసీలకు కేటాయించిన స్థానాలు తగ్గించడం వలన వేల సంఖ్యలో స్థానిక సంస్థలకు చెందిన పదవులు బీసీలు కోల్పోయారని వారు పేర్కొన్నారు. ఇటే వలే తెలంగాణ ప్రభుత్వం జనాభా లెక్కల సందర్భంగా కుల గణన చేపట్టడం వలన ఏఏ కులాలు ఎంతమంది ఉన్నాలనే విషయం అధికారికంగా లెక్క తేలిందన్నారు. ఎస్సీ, ఎస్టీ, బీసీ, మైనారిటీ వర్గాలకు స్థానిక సంస్థలలో ఎన్నికలలో సీట్లుకేటాయిస్తూ అసెంబ్లీలో రెండు బిల్లులు ఏకగ్రీవంగాఆమోదించడం జరిగింది.రాష్ట్ర గవర్నర్ ఆ బిల్లు ను ఆమోదించడం జరిగిమదన్నారు.అయితే మన రాష్ట్ర ప్రభుత్వం బీసీలను ఎన్నికల సందర్భంగా జపం చేస్తూనే మరోవైపు కుల గణనను చేపట్టడానికి ముం దుకు రావడం లేదని మండి పడ్డారు. రాష్ట్ర ప్రభుత్వంపై ఒత్తిడి పెంచి వెనుకబడిన కులాల హక్కులను సాధించ ుకోవడా నికి బీసీ, ఎస్సీ, ఎస్టీ, మైనారి టీ కుల సంఘాలను ఆహ్వానించి రౌండ్ టేబుల్ ద్వారా కార్యాచర ణ చేపట్టి రాష్ట్ర ప్రభుత్వం పైన ఉద్యమాలు చేయాల్సిన అవసరం ఉంద న్నారు.జనగణలో కుల గణన సదస్సును అన్ని వర్గాల వారు బలపర్చాలని సిపిఐ కోరుకుంటుందని వారు కోరారు.సెప్టెంబర్ 27న జరిగే రౌండ్ టేబుల్ సమావేశానికి అన్ని కుల సంఘాల నాయకులు పెద్ద